

అనుదినం జనస్వరం
నవ తెలంగాణ

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శనివారం 18 ఫిబ్రవరి 2023

మార్చి చివరినాటికి లక్ష్యాలు పూర్తి చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో మైక్రో ఆహార శుద్ధి కేంద్రాల పథకం లక్ష్యాలను మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు సంఘాలు, స్వశక్తి మహిళా సంఘాలు, ఆర్థికంగా వెనుకబడిన వివిధ వర్గాల వారికి రుణ సదుపాయం పెంచి మైక్రో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 212 యూనిట్ల ఏర్పాటు చేయడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 63 సంస్థల ఏర్పాటుకు డీపీఆర్‌లు తయారుచేసి బ్యాంకులకు సమర్పించామన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, పురుషోత్తం, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

'న్యాయవాదులకు రక్షణ కల్పించాలి'

నవతెలంగాణ- కాటారం

న్యాయవాదులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలని ప్రముఖ న్యాయవాది పూసాల రాజేంద్రప్రసాద్ శుక్రవారం ప్రకటనలో కోరారు. పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గం లో హైకోర్టు దంపతులు గట్టు నాగమణి వామన్ రావును నడిరోడ్డుపై దారుణంగా హత్యకు గురై నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందని గుర్తు చేశారు. ఈ ఉదంతంలో ఇప్పటివరకు నిందితులను వెలికి తీయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. న్యాయవాదులకు న్యాయం లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బార్ కౌన్సిల్ హైకోర్టు, సుప్రీంకోర్టులు చొరవ తీసుకుని న్యాయవాదులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకురావాలని కోరారు.



రైతు ఆత్మహత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే : ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ - ములుగు

రైతు ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆరోపించారు. ములుగు మండలంలోని రామచంద్రపూర్ గ్రామానికి చెందిన కౌలు రైతు కీసర రాజు పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మద్దతు ధర లేక అప్పుల బాధలకు తాళలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో రైతు ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉన్నదన్నారు. బాధిత రైతు కుటుంబానికి తగు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం ములుగు మండల కేంద్రానికి చెందిన గాదె కొమురయ్య, బండి రమేష్, బోయిని చంద్రయ్య,బైకాని రమేష్, ఇమ్మడి రవి, నునేటి సాంబయ్య, బైకాని ఐలుమల్లయ్యకు చెందిన గడ్డి వాములు గురువారం రాత్రి దగ్ధం కాగా శుక్రవారం బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ములుగు మండల కేంద్రానికి చెందిన పాత సరోజన,ఇంజపూరి రాధ, ఎడ్ల సుగుణ, భూపాల్‌నగర్ గ్రామానికి చెందిన మురహరి అనుదీప్తి,చిలుకల ఎర్ర మల్లయ్యలు, జీవంతరావుపల్లి గ్రామానికి నిగ్గుల నర్సమ్మ ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్‌యాదవ్, మండల మాజీ అధ్యక్షులు కొంపెల్లీ శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కరివేద రాజీ రెడ్డి, గందే శ్రీను, అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, సహకార సంఘం డైరెక్టర్ బొయిని రాజు, గందే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వైవీ గణేష్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. గోవిందరావుపేట మండలం పస్రా నాగారం రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్-109లో పది ఎకరాల్లో నెల రోజులుగా స్థానిక పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. సదరు ప్రభుత్వ భూమిని పుల్యాల వసంతకు అక్రమంగా చేసిన పట్టాను రద్దు చేయాలని అన్నారు. సర్వేనెంబర్-109లో ఎస్‌కే రాఘవాచారి దత్తపుత్రుడు పుల్లాల కష్టారెడ్డికి 30 ఎకరాలకే మాత్రమే హక్కులు కల్పించాలని, అలాగే పదెకరాల్లో 30 మంది రైతులు 20 సంవత్సరాలుగా కాస్తు కబ్జాలో ఉన్నారని అన్నారు. మిగతా పది ఎకరాలు అంగడి స్థలంగా కొనసాగుతోందన్నారు. మొత్తం 40 ఎకరాల్లో ఏ భూస్వామి కూడా కాస్తు కబ్జా లో లేదని భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని జూన్ 2022న పేర్కొన్నారన్నారు. కానీ, ఇదే భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ భూములు అమ్ముకుంటున్న క్రమంలో పేదలను సమీకరించి తమ పార్టీ గుడిసెలు వేసిందని అన్నారు. అధికారులు సర్వే చేసి పేదలకు పట్టాలివ్వాలని, పుల్లల వసంతకిచ్చిన అక్రమ పట్టాను వెంటనే రద్దు చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, రత్నం రాజేందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడిసె వాసుల సంఘం కమిటీ నాయకులు ఎండి సోహెల్ ,కావటం సాంబయ్య, కందుల రాజేశ్వరి, రాజేశ్వరి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్

జనగామ పట్టణంలోని సబ్ జైలు పక్కన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ద్వారా క్లోరైడ్ వాటర్ బయటికి రావడంతో సుమారు 50మంది వరకు ఊపిరి ఆడకుండా అస్వస్థకు గురయ్యారని, వారందరికీ వైద్యం అందించి అక్కడున్న ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘటన స్థలాన్ని సీపీఐ(ఎం) బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రజల ప్రాణాలను గాలికొదిలి ఇతర పనుల మీద శ్రద్ధ పెట్టాడన్నారు. ప్రజలను, జనగామ పట్టణాభివద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జనగామ పట్టణంలో స్థానిక అధికారులు చైర్మన్ ఐక్యత లేక అభివద్ధి కుంటుపడుతోందన్నారు. ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధులు కేటాయించి అభివద్ధికి సహకరించాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందునాయక్, రమావత్ నిత్యనాయక్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య కళ్యాణం లింగం, నాయకులు భాషపాక విష్ణు, సురేష్, గణేష్, కళ్యాణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మృతి ఉద్యమానికి తీరని లోటు : యూటీఎఫ్

నవతెలంగాణ-గార్ల



సమాజం పట్ల నిబద్ధత కలిగి విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన యూటీఎఫ్ సీనియర్ నాయకులు, ఉపాధ్యాయుడు శివరాం ప్రసాద్ మృతి యూటీఎఫ్ ఉద్యమానికి తీరని లోటు అని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘం భవనంలో యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన శివరాం ప్రసాద్ సంతాపసభలో ఆయన మాట్లాడారు. వామపక్ష భావజాలం కలిగిన శివరాం ప్రసాద్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల, బయ్యారం మండలాల యూటీఎఫ్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మంచిపేరు తెచ్చుకున్నారని అన్నారు. విద్యారంగంలో ఎన్నో సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన శివరాం ప్రసాద్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఏఈఓ బి పూల్ చంద్ మాట్లాడుతూ శివరాం ప్రసాద్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ భావోద్వేగానికి గురైయ్యారు. ముందుగా శివరాం ప్రసాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకూబ్, కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, జి భద్రునాయక్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు జవ్వాజి నరసింహరావు, అనంతరాములు, సరోజినీ, సీపీఐ(ఎం) జిల్లా, మండల కార్యదర్శులు సాధుల శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, హెచ్‌ఎం వి పుష్పకుమారి, టీటీఎఫ్, టీపీటీఎఫ్, పీఆర్టీయూ, ఏటీఎఫ్ నాయకులు ఎం శివ, వీరువీరు, బాలాజీ, రమేష్,వెంకన్న, మాజీ ఏఈఓ రాంప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





మహా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

- జిల్లా ఎస్పీ సరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మహా శివరాత్రి సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పి జె సురేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో పోలిస్ బందోబస్తు ఏర్పాట్లు, వాహనాల మళ్లింపు, పార్కింగ్ ప్రదేశాలు, దేవాలయం వద్ద భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం పోలిస్ అధికారులు, సిబ్బందితో సమీక్షించి పలు సూచనలు చేశారు. తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలి రానున్న నేపథ్యంలో ఆలయ సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలీసుశాఖకు సందర్శకులు సహకరించాలని కోరారు. కాళేశ్వరం మొత్తం సీసీ కెమెరాల నిఘాలో ఉందని అన్నారు. 200 మంది పోలిస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పోలిస్ అధికారులు, సిబ్బంది సందర్శకుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. నది ప్రవాహం నేపథ్యంలో ఘాట్‌ల వద్ద,



నిర్దేశిత ప్రదేశాల్లో స్నానాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్‌మోహన్‌రెడ్డి, మహదేవ్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు, మహాదేవపూర్ ఎస్ఐ రాజ్‌కుమార్, జిల్లా పరిధి సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ఉత్సవాలు ప్రారంభం

మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు గణపతి పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మమతానాగరాజు, దేవస్థానం ఈవోఎస్ మహేష్,



అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

ముస్తాబైన ఆలయాలు

మల్హర్‌రావు : మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని నాచారం గ్రామ పరిధి చిట్టడవి గుట్టల్లో వెలిసిన శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయాన్ని శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు చెవురి దేవరాజ్ ఆహ్వాన ప్రతులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి మాట్లాడారు. నేడు మహాశివరాత్రి కల్యాణోత్సవంతోపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉనిర్వహిస్తామన్నారు. 19, 20న ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సఖ్యలో హాజరై ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

గణపురం : మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు మహాశివరాత్రికి ముస్తాబైంది. నేడు గణపేశ్వరాలయంలో శ్రీ శివ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుంది. ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనపేశ్వరాలయాన్ని ముస్తాబు చేశారు. జాగరణ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వైద్య శిబిరం ఏర్పాట్లను డీఎంహెచ్‌ఓ పరిశీలన

ములుగు : నేటి నుంచి రామప్పలో జరగబోయే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామప్ప ఆలయ ప్రాంగణంలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరానికి కావాల్సిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా డీఎంహెచ్‌ఓ అప్పయ్య, స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్, ఆలయ కమిటీ మెంబర్లు, అర్చకులు, వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు.




హరిత ఉద్యమాన్ని చేపట్టిన ఉద్యమ నేత సీఎం కేసీఆర్

- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలో ప్రకతి పరిరక్షణకు హరిత ఉద్యమాన్ని ఉద్యమంగా చేపట్టిన ఉద్యమ నేత సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ 69వ జన్మదినాన్ని పురస్కరించుకుని హన్మకొండ బాలసముద్రం లోని పార్క్‌లో మేయర్ గుండు సుధారాణితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు గోదారమ్మ తెలంగాణ చెంతన ఉన్నప్పటికీ ఎడారి, ఆకలి కేకలకు చిరునామాగా తెలంగాణ ఉండేదన్నారు. కేసీఆర్ దఢ సంకల్పంతో రాష్ట్రాన్ని సాధించి గోదారమ్మను బీడు భూములకు మళ్లించి దేశానికి రోల్ మాడల్‌గా రాష్ట్రంను తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 20 శాతం విస్తీర్ణంతో ఉండి దేశంలో 12వ స్థానంలో ఉన్న తెలంగాణ 2021 లో రెండవ స్థానానికి చేరుకుందని అన్నారు. బాలసముద్రంలోని పార్కుకు కేసీఆర్ ఉద్యానవనంగా నామకరణం చేశామన్నారు. నగరంలోని పార్కులు, జంక్షన్‌లు, ప్రధాన రహదారులను హరిత తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ రాణించాలని, దేశ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,వ మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు'

కాశిబుగ్గ : కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు అభివద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఆజంజాహి మిల్ గ్రౌండ్‌లో సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. జబర్దస్త్ టీంతో సంబరాలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ ఉద్యమ చరిత్ర, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో కూడిన ఎగ్జిబిషన్ ప్రజలను ఆకట్టుకుంది. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌తో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. లారీ డ్రైవర్ కొడుకునైన తనకు కార్పొరేటర్‌గా, మేయర్‌గా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.



పక్కా ప్రణాళికలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో టీబీ నియంత్రణకు అధికారులు పక్కా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. శుక్రవారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టీబీ రహిత దేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గత ఏడాది 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 959మంది టీబీ పరీక్షలు చేయడం లక్ష్యం కాగా 759మందికి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కేటాయించిన 1400 లక్ష్యాలను వందశాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. టీబీ బాధితుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎం, వైద్య అధికారులు వారి పరిధి మేరకు టీబీ నియంత్రణకు ప్రత్యేక డ్యూటీ ప్లాన్ నిర్దేశించుకుని అమలు చేయాలని ఆదేశించారు. టీబీ నిర్మూలనకు విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు. డీఎంహెచ్‌ఓ డి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఉన్న 644 అంగన్ వాడి కేంద్రాలను ప్రతి నెల తనిఖీ చేసి పనితీరు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అంగన్వాడీ కేంద్రాల తనిఖీకి మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.5కోట్లు మంజూరు చేసిందని అన్నారు. అదనపు నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో గతంలో ఖాళీగా ఉన్న 145 అంగన్‌వాడి టీచర్ల పోస్టులను పారదర్శకంగా భర్తీ చేశామన్నారు. ప్రస్తుతం ఖాళీ పోస్టులు పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. డీడబ్ల్యూఓ శామ్యూల్, సీడీపీఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం దేవస్థానం నూతన పాలకవర్గం నియామకం

- చైర్మన్‌గా లింగంపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహాదేవపూర్




మహాదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానం నూతన పాలకవర్గంను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా లింగంపల్లి శ్రీనివాసరావు, పాలకవర్గం డైరెక్టర్లుగా కలికోట దేవేందర్, ఆడప సమ్మయ్య, కుంభం పద్మ సిద్ధాంతి భాను, ప్రకాష్, మండే వెంకటస్వామి, బండి రాజయ్య, ఆరెల్లి సత్యనారాయణయణ, ఏ రమేష్ బాబు, కామెడీ రామ్‌రెడ్డి, శ్యామసుందర్, ఎస్ రాజయ్య, కోరిపల్లి దేవేందర్‌రెడ్డి నియమితులయ్యారు. తమ నియామాకానికి సహకరించిన పెద్దపెల్లి జెడ్పి చైర్మెన్ పుట్ట మధుకు భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌కు, నాయకులకు నూతన పాలకవర్గం కతజ్ఞతలు తెలిపింది.



ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఐటిడిఏ పిఓ

నవతెలంగాణ -తాడ్వాయి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం మేడారంలోని ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, కంప్యూటర్లు, ప్రొజెక్టర్ ఇన్స్టాలేషన్ లను పరిశీలించారు. విద్యార్థుల మెనూ మార్గదర్శకాలను, సిలబస్ తదితర అంశాలపై పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తోపాటు, రిస్ట్‌వాచ్‌లు, విద్యాసామాగ్రికి సంబంధించిన అకాడమిక్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంకిత్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో విద్యకు ఉన్నప్రాముఖ్యత మరి దేనికీ లేదని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో గెలుపోటములు సహజమని, ఓటమితోనే విజయాన్ని సాధించేందుకు వీలౌతుందన్నారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేడారం ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు తల్లడి సరోజన, వార్డెన్ గొగ్గల సజన, పిడి గడ్డం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు గుంట సమ్మయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈనెల 23న మంత్రి కేటీఆర్ పర్యటన

- విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 23న జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్ర పర్యటనలో సింగరేణి కార్మికుల కోసం భూపాలపల్లి ఏరియాలో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన 994 డబుల్ బెడ్రూం క్వార్టర్లు, జిల్లా కేంద్రంలో పేదల కోసం రూ.50 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి



కేటీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. రూ.కోటితో నిర్మించిన గణపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ నూతన కార్యాలయ భవనం, మండలంలోని మైలారం వద్ద రూ.6 కోట్లతో డైట్ కళాశాల కోసం నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. వీటితోపాటు రూ.2 కోట్లతో జిల్లా కేంద్రంలో నిర్మించిన బీఆర్‌ఎస్ నూతన కార్యాలయం భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ.4.50 కోట్లతో చేపట్టిన మినీస్టేడియం పనులకు శంకుస్థాపన చేస్తారని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, బీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, పీఏసీఎస్ చైర్మెన్ మేకల సంపత్‌కుమార్, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, అర్బన్ మాజీ అధ్యక్షుడు సాంబమూర్తి, ఆలయ చైర్మెన్ గడ్డం కుమార్ రెడ్డి, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి : టీఎంకేఎంకేఎస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పరకాల పట్టణంలో 40 ఏండ్లుగా చేపలు అమ్ముకుంటున్న స్థలంలోనే చేపల మార్కెట్ నిర్మించి మత్స్యకారులను ఆదుకోవాలని టీఎంకేఎంకేఎస్ డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ.. పరకాల మున్సిపల్ పట్టణంలో



కూరగాయల మార్కెట్ రోడ్‌పై 40 ఏండ్లుగా చేపలు అమ్ముకుంటూ 25 మత్స్యకార కుటుంబాలు జీవిస్తుని, వారికి చేపల మార్కెట్ నిర్మించి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇందుకు మున్సిపల్ కమిషనర్ స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్, పరకాల మండల అధ్యక్షులు స్వామి, కార్యదర్శి కుమారస్వామి, బిక్షపతి, అశోక్, సంఘం పరకాల చేపల మార్కెట్ అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి సరోజన, హిమబిందు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.





అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ చీరాలు శుక్రవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. గత సంవత్సరం జనవరిలో మహదేవపూర్ పోలిస్‌స్టేషన్‌లో విధుల్లో చేరాడు. గత నెల అతని ఇంటి వద్ద కింద పడిపోగా చేతికి బలమైన గాయం అయింది. అంతకుముందు కాలుకు గాయం కాగా కాలును తొలగించారు. ఈ క్రమంలో అనారోగ్యం పాలై చీరాలు మృతి చెందారు. సీఐ కిరణ్ ఐ రాజ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు.

108 వాహనం తనిఖీ

నవతెలంగాణ- కాటారం

కాటారంలోని 108 వాహనాన్ని భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్ మెరుగు నరేష్ శుక్రవారం తనిఖీ చేశారు. వాహనంలోని ప్రాథమిక చికిత్స పరికరాలు, మెడికల్ కిట్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. అత్యవసర సేవలందిస్తున్న 108 వాహనంలో మరింత మెరుగ్గా స్పందించి అమాయకుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమర్జెన్సీ టెక్నీషియన్ సత్యనారాయణ, పైలట్ రమేష్‌కు సూచించారు.

ఆస్పత్రిని డీఎంహెచ్ఓ తనిఖీ

నవతెలంగాణ-రేగొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం భూపాలపల్లి డీఎంహెచ్ఓ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను, ఫార్మసిస్టు ల్యాబ్ లను, వైద్య సిబ్బంది హాజరు పట్టికను, పరిశీలించారు. అనంతరం డాక్టర్ హిమబిందును మండలంలోని రోజువారి అవుట్ పేషంట్ వివరాలను, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి టెస్టులు చేసి మందులు సకాలంలో ఇచ్చి వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

రానున్న ఎస్ఎస్సీ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కషి చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం సూచించారు. ఐటీడీఏ పరిధి గిరిజన ఆశ్రమ పాఠశాలలకు ఐటీడీఏ ద్వారా ఎస్ఎస్సీ విద్యార్థులకు స్పెషల్ విద్యా కిట్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆకులవారి గణపురం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు విద్యకిట్లు పంపిణీ చేశారు. కాగా పాఠశాల హెచ్ఎం రేవతి, వార్డెన్ శ్రీలత విద్యార్థులకు స్పెషల్ కిట్లను పంపిణీ చేశారు. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించేందుకు విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.



గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-వెంకటాపురం

భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారి కంకల వాగుపై ఉన్న బ్రిడ్జికిరువైపులా రోడ్డు ప్రమాద భరితంగా తయారైంది. శివరాత్రి సందర్భంగా సమీపంలోని శివాలయానికి సందర్శకులు, ప్రయాణికులు అధిక మొత్తంలో రాకపోకలు సాగిస్తారు. ఈ క్రమంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చేయూత స్వచ్ఛంధ సంస్థ సభ్యులు స్థానిక జడ్పీటీసీ పాయం రమణతో కలిసి శుక్రవారం రోడ్డుపై కంకర పోసి గుంతలు పూడ్చివేశారు. సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ అద్వర్యంలో గుంతలు పూడ్చి వేశారు. రోడ్డుకు మరమ్మతులు ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకున్నా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుంతలు పూడ్చినందుకు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శశికుమార్, నందిని, వర్మ పాల్గొన్నారు.



ప్రత్యేక తరగతులతోనే ఉత్తీర్ణత : రవీందర్

నవతెలంగాణ-మంగపేట

ఆశ్రమ పాఠశాలల్లోని పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులతోనే ఉత్తీర్ణతా శాతాన్ని పెంచుకోవాలని ఏసీఎంఓ కోడి రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా స్టడీ మెటీరియల్, బ్యాగులు, ఆల్ ఇన్ వన్, గడియారాలు, క్యాలిక్యులేటర్లు, ప్యాడ్స్ వంటి వస్తువులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులు దోహదపడతాయని అన్నారు. తరగతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు చేలా శాంత, ఉపాద్యాయులు ఎన్ కోటయ్య, ఇ వేణు, పి నర్సింగారావు, కె సునిత, ఎం సంధ్య, ఎం అంజని పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ - ములుగు



ములుగు పరిసర ప్రాంతం మాధవరావుపల్లి గ్రామంలోని కేజీబీవీ విద్యార్థినిలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారనే సమాచారం మేరకు శుక్రవారం ఆర్బిఎస్కే టీం పాఠశాలను సందర్శించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పదిమందికి జలుబు, దగ్గు, ఒకరికి ఎడమ చెయ్యి వాపు ఉండడంతో ఆస్పత్రికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేశారు. డీఎంహెచ్ఓ అప్పయ్య సంబంధిత ఆర్థోపెడిక్ డాక్టర్ తో చూపించి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు ఫార్మసిస్ట్ మాధురి, ఏఎన్ఎం సుభాషిని పాల్గొన్నారు.



విద్యార్థులే మార్గదర్శకం కావాలి : భూక్య దేవ్‌సింగ్

నవతెలంగాణ - ములుగు

విద్యార్థులు దేశం భవిష్యత్తుకు మార్గదర్శకం కావాలని ప్రజా సేవకులు భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. ములుగు పట్టణంలోని బాలికల హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా దేవ్‌సింగ్ మాట్లాడుతూ అందరూ కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలన్నారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగుల భవిష్యత్తు కోసం తాను కషి చేస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో ములుగు నియోజకవర్గ ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు పాటుపడతామన్నారు. అనంతరం జంగాలపల్లి గ్రామానికి చెందిన పారునందుల ప్రమోద్ కుమార్ ఇటీవల మతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జన నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు దేశికే నేత సీఎం కేసీఆర్ కు హదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొప్ప మానవతామవాది అని అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో రక్తదానం, అన్నదానం, వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి సీఎం కేసీఆర్ భారత ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివద్ధికి నిరంతరం పరితపించే మహనేత సీఎం కేసీఆర్ అని కొనియాడారు. వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తెలంగాణను ఎంతోమంది పరిపాలించి అభివద్ధిలో వెనుకబడేశారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తరువాత వెనుకబడిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలోని అన్ని కులాలు, వర్గాలు సంక్షేమం, అభివద్ధిలో ముందున్నాయన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలన్నింటిని అధునాతనతనంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, పీఏసీఎస్ చైర్మెన్ మేకల సంపత్ కుమార్, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, అర్బన్ మాజీ అధ్యక్షుడు సాంబమూర్తి, ఆలయ చైర్మెన్ గడ్డం కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, నాయకులు బీబీచారి, సదానందం, మేనం రాజేందర్, లట్ట రాజబాబు, తిరుపతి, రామన్న రాములు యాదవ్, గెడడ రాము, సంపత్, తాటీ అశోక్, మోకిడి అశోక్, మాడ ప్రతాప్ రెడ్డి, గండీ శ్రీనివాస్ గౌడ్, మహిళా అర్బన్ అధ్యక్షురాలు తిరుపతమ్మ, యూత్ నాయకులు రాజు, పోలవేణి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదినం

ఉపాధి హామీ కాంటాక్ట్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరై కేక్ కట్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ యస్ కె జమీర్ పాష హాజరయ్యారు. అనంతరం మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాకా అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ, అభివద్ధి చేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు, వారి అభివద్ధికి పాటుపడుతున్నారన్నారు. గ్రామీణాభివద్ధికి పెద్దపీట వేశారన్నారు. ఉపాధి హామీ సిబ్బంది కషితో దేశంలో ప్రతి సారి తెలంగాణకు అవార్డులు వస్తున్నాయన్నారు. ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు తీరుస్తారని చెప్పారు. గౌరవ సలహాదారులు విఠల్ దుబాసి(ఐసి), కో చైర్మన్ల రాజు(ఐసి)బి.మధుకర్, పీ.నవీన్ కన్వీనర్ శ్రావణ, రేణుక, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు రాజు, ప్రకాష్, లింగమూర్తి, భాను శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి

గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయంలో గట్టమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. క్రియాశీలకంగా, రాజకీయంగా, అనేక విధాలుగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని చావును సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, పాటు స్థానిక ఎంపిటిసి గొర్టె సమ్మయ్య, జాకారం సర్పంచ్ దాసరి రమేష్,సీనియర్ నాయకులు జలగం మోహన్‌రావు, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(చిన్నా) చింతల పూడి నరేందర్ రెడ్డి, ములుగు మండల మైనారిటీ, ఎస్టీ అధికార ప్రతినిధి రాజా హుస్సేన్, వంకుడోత్ రాందాస్, ముడుతన పెల్లి మోహన్, లియకత్ అలి, అజారుదిన్, నెరెళ్ల శంకర్, గజ్జి నగేష్, ప్రసాద్, కాసిం, వార్డు సభ్యులు బల్లురి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- కార్మిక సంఘం నాయకులు రియాజ్ అహ్మద్, కామెర గట్టయ్య

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



ఆరు నెలల క్రితం సింగరేణిలో డిస్మిస్ చేసిన కార్మికులను వెంటనే వన్ టైం సెటిల్మెంట్ కింద విధుల్లోకి తీసుకోవాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజ్‌భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఏరియాలోని కేఎల్‌పి గనిలో సాదుల ప్రకాష్ అనే సీనియర్ సర్దారును మైన్ యాక్సిడెంట్‌కి బాధ్యులు చేస్తూ సింగరేణి యాజమాన్యం డిస్మిస్ చేసిందన్నారు. 135 సంవత్సరాల సింగరేణి చరిత్రలో ఎన్నో మైన్ ఆక్సిడెంట్స్ జరిగినా ఏనాడు అధికారులపై ఇంత సీరియస్ యాక్షన్ తీసుకోలేదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా సాదుల ప్రకాష్‌ను మైన్ ఆక్సిడెంట్ కి బాధ్యుడిని చేస్తూ డిస్మిస్ చేయడం అమానుషమని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కార్మికుల బతుకులు ఆగమాగం అవుతున్నాయని అన్నారు. ఈ డిస్మిస్ లకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాధ్యత వహించాలన్నారు. సింగరేణి యాజమాన్యం కూడా కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. డిస్మిస్ కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తు పోరాటాలలో భాగంగా అన్ని డివిజన్‌ల జీఎం ఆఫీస్‌ల ముందు ధర్నా కార్యక్రమాలు, సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమలు చేపడతామని కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో ఇతర కార్మిక సంఘాలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, ఐ ఎఫ్ టి యు ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, కార్మిక సంఘాల నాయకులు దాసరి జనార్ధన్, అనిల్ రెడ్డి, రమేష్, రాళ్ల బండి బాబు,ఈ .రవి, శ్రీధర్, నరసయ్య, డిస్మిస్ కార్మిక సంఘం నాయకులు ఆరు ముళ్ళ యుగేందర్, జమ్మికుంట రమేష్, మేదరి శ్రీనివాస్, మాతూరి మహేందర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం..

నవతెలంగాణ-మంగపేట

యువతి అదృశ్యంపై కేసు నమోదైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్సై తాహిర్ బాబా తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపురంబోరుకు చెందిన జనగం కళ్యాణి(19) వరంగల్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. చదువు ఇష్టం లేని కళ్యాణి నాలుగు నెలలుగా కాలేజీకి వెల్లకుండా ఇంట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో ఈనెల 15న 'నన్ను వెతకకండి' అని లెటర్ రాసి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో రెండు రోజులుగా బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకి తెలియ రాలేదు. యువతి తండ్రి కష్ట ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



'వెంకటసాయి అకాల మరణం తీరని లోటు'

నవతెలంగాణ-గోవిందరావుపేట

వెంకట సాయిగౌడ్ అకాల మరణం గౌడ గీత కార్మిక లోకానికి తీరని లోటు అని గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గౌడ గీతా కార్మికుడు బండపల్లి వెంకటసాయి గౌడ్ సంతాప సభలో బిక్షపతిగౌడ్ మాట్లాడారు. మచ్చపూర్ వద్ద ప్రమాదం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన అకాల మరణం పొందారన్నారు. నాయకులు బండపల్లి శివుడు, గాజుల కర్ణాకర్, రేస్ హుస్సేన్, బుస్సాపూర్ మాజీ సర్పంచ్ పాలెం యాదగిరి, బండపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-గోవిందరావుపేట





కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు ఆర్‌బిఎస్‌కె ములుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని పసర పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ... సంపూర్ణ అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగుకు శ్రీకారం చుట్టిందన్నారు. సిబ్బంది తెలిపిన ప్రకారంగా వంతుల వారీగా గ్రామ ప్రజలు ప్రకటించిన వారు మాత్రమే రోజువారీగా వచ్చి కంటి పరీక్షలు నిర్వహించోకాలన్నారు. కంటి వెలుగుకు అవసరమైన సహాయ కార్యక్రమాలను పంచాయతీ వైద్య సిబ్బంది అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరిత, సుజాత, వీఆర్ఓ పూజ, ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్లు రమ్య, నర్సింగరావు, వాసవి, శ్యామల , చంద్రకళచ, మాధవి, రమణమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపాలన్నదే..

గ్రామీణ ప్రాంత ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బుస్సాపురం సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బుస్సాపురం పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపసర్పంచ్ భేటీ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చాపల ఉమాదేవి, వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్, సిహెచ్ఓ సదానందం, హెచ్ వ నీరజ లక్ష్మిఏఎన్ఎం వెంకట నరసమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు : ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ శ్యామల శారద శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారద మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైద్యాధికారి అభినవ్, సిబ్బంది కోటిరెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరేష్, ఉపసర్పంచ్ కోటేశ్వరరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండల విలేకరి తిర్వాయిముడి పురుషోత్తం సోదరుడు కాటాపూర్ గ్రామానికి చెందిన రవి(60) గురువారం రాత్రి మృతిచెందాడు. శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, ముంద్రాతి రాజశ్రీ, రైతు సమన్వయ కమిటీ నాయకులు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, గౌరబోయిన నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కోఆప్షన్, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, వైఎస్సార్ తెలంగాణ ములుగు జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి నరసింహయ్య, మండల అధ్యక్షులు బాగే నరసింహులు, యూత్ అధ్యక్షులు దిడ్డి రంజిత్, తదితరులు పరామర్శించారు. రవి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వార్డుమెంబర్ మేడిశెట్టి సమ్మయ్య, బీజేప మండల మాజీ అధ్యక్షులు పాలకుర్తి సాయి బాబు, బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు నాగమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరబోయిన బిక్షపతి, మోరే బిక్షం, మద్దూరి రాములు, బీఆర్ఎస్ గంగారం గ్రామ కమిటీ అధ్యక్షులు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలకు గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ- తాడ్వాయి



మురుగప్ప గ్రూప్ వారి కోరమండల్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలోని విద్యార్థినిలకు గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కారంలో కాటాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని ఎగ్గడి నాగశరణ్య, బాగే పావనీయులు ఎంపికై ప్రతిభా పురస్కారాలు పొందారు. నార్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు సంబంధించి ఇద్దరు విద్యార్థులు కూడా ఎంపికయ్యారు. మొదటి ప్రతిభ పురస్కారం కింద ఎగ్గడి నాగశరణకు రూ.5వేలు, ద్వితీయ ప్రతిభా పురస్కారం కింద దామెర్వాయి గ్రామానికి చెందిన బాగే పావనికి రూ.3వేల500 అందజేశారు. బాలికలు పురస్కారాలు పొందడం పట్ల మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, రాజకీయవేత్తలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

వారం రోజుల్లో వీడీఓ క్వార్టర్స్ కూల్చి వేస్తాం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న వీడీఓ క్వార్టర్స్ వారం రోజుల్లో కూల్చి వేస్తామని ఎంపీడీవో అరుంధతి శుక్రవారం క్వాటర్స్‌కు నోటీస్ అంటించారు. 40 ఏండ్ల కిందట నిర్మించిన వీడీఓ క్వాటర్స్ (విలేజ్ డెవలప్మెంట్ అధికారి క్వార్టర్స్)ను ఇద్దరు వ్యక్తులు, నంలోకి తీసుకొని వాటిని దక్కించుకునే ప్రయత్నం చేశారు. దీంతె గ్రామస్తులు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లగా క్వాటర్స్ స్వాధీనం చేసుకునేందుకు కమిటీని వేసి నాలుగు రోజుల క్రితం తాళాలు పగలగొట్టి షట్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ భవనాలు శిథిలావస్థకు చేరుకొని కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో ముందస్తుగా వాటిని కూల్చేందుకు నోటీస్ బోర్డు అంటించినట్లు ఎంపీడీఓ తెలిపారు.



కోటగుళ్లకు స్టీల్ హుండీలు బహూకరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు శుక్రవారం గణపురం మండల కేంద్రానికి చెందిన పబ్బ సరోజన రాజయ్య గౌడ్, పబ్బ కళ్యాణి, శంకర్‌గౌడ్‌లు రూ.20 వేల విలువైన స్టీల్ హుండీలను బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని తాము హుండీలను బహుకరించినట్లు తెలిపారు.



ఐదు బస్తాల దాన వితరణ

కోటగుళ్ల గోశాలకు చెల్పూర్, వీర య్యపల్లి గ్రామానికి చెందిన ఆడ్డూరి శ్రీధర్ రావు మంజుల దంపతుల కూతురు డాక్టర్ హిరణ్య సాయి ఐదు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని ఘనంగా సన్మానించారు. అలాగే కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ కతజ్ఞతలు తెలిపింది.

వంటగది నిర్మాణానికి సర్పంచ్ విరాళం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో వంటగది నిర్మాణం కోసం సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్ రూ.10వేలతో కంకర, డస్టును శుక్రవారం ఆలయ కమిటీకి అందించారు. కాగా సర్పంచ్‌కు ఆలయ కమిటీ కతజ్ఞతలు తెలిపింది.

సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా పనులు ప్రారంభించినట్లు అయన తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చొరవతో చెల్పూర్ గ్రామాన్ని అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ రజియా, వార్డు సభ్యులు అయితు రమేష్, రామదాసు రాజు, పిన్నింటి మాధవరావు, కొత్త వెంకటేశ్వర్లు. మాజీ సొసైటీ చెర్మన్ మల్హల్‌రావు, అరె సాంబ శివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు బోరు బావి

- సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు

నవతెలంగాణ-గణపురం



వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు బోరుబావి వేయించినట్లు పరుశురాంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పరుశురాంపల్లి ఎస్సీ కాలనీలో బోరుబావిని వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా బోరుబావి వేయించినట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సహకారంతో గ్రామంను అభివద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌గా బి రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా మండల కేంద్రమైన తాడిచర్ల దళిత, సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ మండల అధికారప్రతినిది బండి రాజయ్య ను నియమించారు. శుక్రవారం బండి రాజయ్య విలేకర్లతో మాట్లాడారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌కు, తన నియామకానికి సహకరించిన మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు.



జిల్లా ఎస్పీని కలిసిన బీఎస్పీ జిల్లా నాయకులు

నవతెలంగాణ-ములుగు

నూతనంగా ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తిక్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు శనిగరపు నరేష్ కుమార్, మైస సతీష్, జిల్లా నాయకులు రాజశేఖర్ వర్మ, కలువల నరేష్, జన్ను శ్రీకాంత్, సలీం, ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు పసులాది ముఖేష్ పాల్గొన్నారు.




లైసెన్సుల్లో తప్పులను సరిచేసుకోవాలి : కమిషనర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ట్రేడ్ లైసెన్స్ మంజూరి నిమిత్తం సర్వే చేసిన దుకాణాలు ఏమైనా దిద్దుబాటు ఉన్నచో ఈనెల 28 వ తేదీలోగా ఆన్‌లైన్‌ఓ సరి చేసుకోవాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ ప్రావీణ్య ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ సర్వే జరిగి ఎస్ఎంఎస్ రాని దుకాణాదారులు www.gov.in వెబ్‌సైట్‌లో తిరిగి నమోదు చేసుకోవాలన్నారు. ఇంకనూ సర్వే జరగకుండా ఏమైనా దుకాణాలు మిగిలి ఉన్నట్లయితే ఆయా దుకాణాల యజమా నులు వెంటనే www.gov.in వెబ్ సైట్ లో ఆన్లైన్ ట్రేడ్ లైసెన్స్ అప్లికేషన్‌లోకి వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే మార్చి 1 ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణాదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

నవతెలంగాణ-వేలేరు



మండలకేంద్రం వేలేరులోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంజీఎస్ఆర్ఈజీఎస్ 2 వ విడత సామాజిక తణిఖీ, ప్రజావేదిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. 2020 నవంబర్ 1 నుండి 2022 మార్చి 31 వరకు రూ.2 ,79 ,86 ,323 ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సమ్మిరెడ్డి, జెడ్పిటీసి చాడ సరిత, ఎంపిఓ విమల, అడిషనల్ డిఆర్డిఓ రవి, అంబుడ్స్ మెన్ నాగరాజు, విజిలెన్సు ఆఫీసర్ నర్సింహారెడ్డి, క్యూసి శ్రీనివాస్, ఎపిఓ సంపత్, ఎస్సార్పీ నర్సయ్య, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని గిరిజన బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల (వసతి గహం) ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభానికి కిందికి అమర్చడం ద్వారా విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ వసతిగృహం ఆవరణలోనే స్నానపు గదులు, మరుగు దొడ్లు ఉన్నాయి. వర్షాకాలంలో అయితే షార్ట్ సర్క్యూటయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈ విషయంపై విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని విద్యార్థులు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభానికి కిందికి అమర్చడం ద్వారా బట్టలు ఆరబెట్టుకుంటున్న క్రమంలో విద్యార్థులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యార్థులసంక్షేమం కోసం సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్వన్, డబ్ల్యుహెచ్‌వో రాంచందర్‌నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతాం : చంద్రమౌళి, ఏడిఈ పర్వతగిరి

వసతి గృహం ఆవరణలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా సిబ్బందితో వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మనఊరు-మనబడి పనులు వేగవంతం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ.గోపి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మం దిరంలో మనఊరు-మన బడి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బీ.గోపి మాటాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో అన్నివసతులు కల్పించి నాణ్యమైన గుణాత్మక విద్య నందించాలనే ప్రభుత్వఆదేశాలకునుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మన ఊరు-మనబడి పనులు అనుకున్నలక్ష్యంతో పనులు పూర్తిచేసే విధంగా అడుగులు వేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారనిఅభివృద్ధిపనులు మాత్రం ముందుకు సాగట్లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ శ్రీవత్స కోట, డీఈవో వాసంతి, పిడి సంపత్‌రావు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు గవర్నర్ తమిళి సై

నవతెలంగాణ-హనుమకొండ

మహా శివరాత్రి సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని హాయగ్రీవాచారి గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో తెలంగాణ గవర్నర్ తమిళసై పాల్గొంటారని బిజెపి అధికార ప్రతినిధి ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన హనుమకొండ హైగ్రవాచారి మైదానంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాశివరాత్రి సందర్భంగా ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ లోని హైగ్రవాచారి మైదానంలో ఈ రోజు సాయంత్రం ఐదు గంటల నుండి శనివారం ఉదయం 4గంటల వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నామని ఈ ఉత్సవాల్లో ముందుగా రుద్రాభిషేకం ,సంగీత విభావరి ,సప్త హారతి పేరిణి శివతాండవం ఉంటాయన్నారు. అనంతరం ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, సీబీఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ, ప్రముఖ ప్రవచన కారుడు బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ప్రసంగాలతోపాటు ప్రముఖ గాయకులు మోహన భోగరాజు, మాట్ల తిరుపతి,శశిధర్‌శర్మ, లక్ష్మి, దీపు లచే సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళసై హాజరవుతున్నారని ఈ ఉత్సవాలను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

వీరన్న నాయక్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఎటి తండా గ్రామపార్టీ అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్ గతరెండు రోజుల క్రితం రోడ్డుప్రమాదంలో గాయపడి హన్మకొండ చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించి ఆరోగ్యపరిస్థితి తెల్సుకుని మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులకు సూచించారు.ఎమ్మెల్యేవెంట జెడ్పీటీసీ బానోత్ సింగులాల్ తదితరులు ఉన్నారు.

గుడిసెవాసులకు జీవో నెం.58 ప్రకారం పట్టాలిప్పించండి

చీఫ్‌విప్ దాస్యంకు సీపీఎం జిల్లా కమిటీ వినతి

నవతెలంగాణ-హనుమకొండ



రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి గుడిసె వాసులకు జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలిప్పించాలనిశుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని క్యాంప్ ఆఫీస్‌లో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కి సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ ప్రతినిధి బందం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సీపీఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి మాట్లాడుతూ జిల్లా లో 12 కేంద్రాలలో సుమారు 8500 మంది ఇండ్లు లేని నిరుపేదలు ఇంటి కిరాయిలుకట్టలేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి జీ.ఓ నెంబర్ 58 ప్రకారం పట్టాలిచ్చి, పక్క గృహలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ భూములలో రియల్ ఎస్టేట్‌దారులు కబ్జాలకుచేస్తుంటే ఆ భూములను రక్షించడం కోసం ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. కావున మీరు జోక్యం చేసుకొని నిలువ నీడలేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను రక్షించి ఆదుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ ను ఆయన కోరారు. ఈ భూపోరాటాల సందర్భంగా నాయకులు, గుడిసెవాసులపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు. గతంలో ప్రభుత్వ భూములను రక్షించడానికి అనేక పోరాటాలు చేసి 30 వేల మంది కుటుంబాలకు పట్టాలిప్పించిన చరిత్రసిపిఎం పార్టీదని ఆయన అన్నారు. పేరుమోసిన హయగ్రీవాచారి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే వెలికి తీసి, సుప్రీంకోర్టు వరకు పోరాడి సాధించి ప్రభుత్వానికి అప్పచెప్పిన చరిత్ర సిపిఎం పార్టీదని గుర్తు చేశారు.

పై ప్రాంతాలలో వేసుకున్న భూములను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సర్వే చేసి పేదలకు పట్టాలిప్పిం చాలని కోరారు. స్పందించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సీపీఎం ప్రతినిధి బృందంలో జిల్లా కమిటీ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, గొడుగు వెంకట్, మందసంపత్, కాడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవాలు రెండవ రోజున ఉదయం 8-00 లకు అశ్వవాహనసేవ గవ్యాంతపూజలు, వాస్తుపూజ. పర్యగ్నికరణ రుద్రహోమము ప్రాత రౌపాసన బలిహరణలు పర్యగ్నికరణ. అష్టోత్తర (108)శతకలశార్చన మహాన్యసపూర్వక మహరుద్రము. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, అయినవోలు మధుకర్ శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, నందనం మధు శర్మ, వేద పారాయణదారులు గట్టు పురుషోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక జోషి, దేవాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఏర్పాట్లు పరిశీలించి డీసీపీ కరుణాకర్

శ్రీ మల్లికార్జున స్వామిదేవస్థానంలో శనివారం నిర్వహించనున్న మహాశివరాత్రి శివ కళ్యాణం, పెద్దపట్నం ఏర్పాట్లు ను పరిశీలన చేసిన డీసీపీ కరుణాకర్, మమూనూర్ ఏసిపి కృపాకర్, సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్ఐ వెంకన్న, దేవాలయ కా ర్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

ఎంజేబీపీలో హరితహారం

నవతెలంగాణ-శాయంపేట



మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబ డిన తరగతుల గురుకుల పాఠశాలలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో హరిత హారం కార్యక్రమం చేపట్టి విద్యార్థులతో కలిసి మొక్కలునాటారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశవ్యాప్తంగా జరగాలని, దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా బిఆర్ఎస్‌నువిస్తరించి అధికారం చేపట్టే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ యువజన నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, ఊదరి మహేష్, బలవంతుల రాజు, ప్రిన్సిపల్ మోతే రాజ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-వేలేరు



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. వేలేరు మండల కేంద్రానికి చెందిన బిల్లా రాజు గత కొన్ని నెలలక్రితం ప్రమాదవశాత్తు మతిచెందారు. బిల్లా రాజు బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండటంతో రూ.2 లక్షల చెక్కు ను అతని భార్య విజయకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తూ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, వైస్ ఎంపీపీ సంపత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, యువజన సంఘం అధ్యక్షుడు గోవింద సురేష్, మండల సమన్వయకర్త రాజేశ్వర్ రెడ్డి, జోగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని తహశీల్దార్‌కార్యాలయంలో కెవిపిఎస్ ప్రచురించిన 2023 డైరీని మండల తహశీల్దార్ చలమల్ల రాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు బొట్లకుమార్,మండల ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని ధర్మారం గ్రామం బీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కార్యకర్తలు శుక్రవారం పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఏళ్లలో బిఆర్ఎస్ పాలన సహించలేక ధర్మారంలో డబుల్ బెడ్‌రూమ్, దళిత బంధు, ప్రభుత్వ పథకాలు పేదప్రజలకు అందలేదు అంటూ ఆవేదనతో ఇబ్బంది పడుతున్నారు కానీ, పెద ప్రజల గోడు వినకుండా కొంతమంది బడా నాయకుల కనుసన్నల్లో ప్రభుత్వ పథకాలు నడుస్తున్నాయన్నారు. పార్టీలో చేరినవారు గడల రమేష్‌యాదవ్, పల్లె రవీందర్ గౌడ్, పిడుగు నాగరాజు యాదవ్, బాషిక ఐలయ్య, నాగరబోయిన సదానందం, మారబోయిన సురేందర్, పల్లె రామకష్ణ గౌడ్, బాలసారి సుధాకర్ గౌడ్, గడల కార్తీక్, గట్టు పవన్, బాలసాని ఆదిత్య, పల్లె ప్రమోద్, బాచట్టి మోహన్ రావు, లకిడే బాలకష్ణ, శ్రీకాంత్, పల్లె ప్రవీణ్, బాషిక చిన్న రాజు, గుండెబోయిన పవన్, మారబోయిన శ్రీనివాస్, గడలా వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుల కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలుబాల కష్ణయ, వరికోల్ మధుకర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ



నవతెలంగాణ-హనుమకొండ

గ్రేటర్ వరంగల్ నూతన కమిటీ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టింది. ప్రెస్ క్లబ్ లో ఉదయం ముందుగా వేదపడింతుల ఆధ్వర్యంలో పూజా, ఆశీర్వచన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొళ్ల అమర్ ఆధ్వర్యంలోఈసీ మీటింగ్ జరిగింది. కార్యదర్శి ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు సభ్యులంతా ఆమోదం తెలిపారు. వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదంతెలిపారు. అలాగే కాజీపేట, హసన్‌పర్తి మీడియా పాయింట్‌లకు నిర్వహణ ఖర్చులకోసం నెలవారీగా రూ.10వేలు ప్రెస్‌క్లబ్ చెల్లించాలని నిర్ణయించారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగే ప్రెస్ మీటింగ్‌ల విషయంలో ప్రెస్‌క్లబ్‌హాల్ నిర్వహణ, పారదర్శకంగా ఆదాయ,వ్యయాల నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికైన కమిటీపైన, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పైన నిరాధార ఆరోపణలు, సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు, నిందారోపణలు చేయకూడదని సూచించింది.

ఎవరైనా అతిక్రమిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కమిటీ హెచ్చరించింది.నూతన కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా స్వీటు బాక్సుల పంపిణీ, కంటి వెలుగు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడంపై అభినందన తీర్మానంచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రెసిడెం ట్లు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, విష్ణువర్ధన్, ఈసీలు హరీశ్, శ్రీకాంత్, అంజనేయులు, నయూంపాష, వేణుగోపాల్, దిలిప్, సంజీవ్, భరత్, మంచాల రాజు,విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యా విధానం కావాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



తెలంగాణలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాస్తిక్ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయని విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన విధానంతో ఆలోచించకుండా మూఢనమ్మకాల వైపు వెళ్తున్నారని, మరోవైపు పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయులు శాస్త్రీయ విద్యా విధానాన్ని బోధిస్తే విద్యార్థులు, తల్లిదండ్రులు, వ్యతిరేకించడం దారుణమని, రాష్ట్రంలో హేతువాదులు ప్రజాస్వామ్యవాదులపై దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వేదాంత మౌర్య మాట్లాడుతూ, పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంచే బోధనలు ఉండాలి తప్ప కులానికి మతానికి రాజకీయానికి సంబంధం ఉండే అటువంటి పాఠాలు ఉండకూడదన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఒక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు బైరి నరేష్, రాష్ట్ర నాయకులు అచ్యుత్ రాజ్, మంద దిలీప్, నవీన్ యాదవ్, వరుణ్ అసుర, పాల్గొన్నారు.

చిరువ్యాపారాలతోనే ఆర్థికాభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి



చిరు వ్యాపారాలతోనే ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని చింతనెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ అన్నారు. గ్రామంలో బోనగిరిశేఖర్‌కొత్తగా ఏర్పాటు చేసుకున్న వాటర్ ప్లాంటును శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత చిన్న చిన్న కుటీర పరిశ్రమలు,చిరు వ్యాపారాలను ఏర్పాటు చేసుకుని నిరుద్యోగ సమస్యను నిర్మూలించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, మాజీ ఎంపీటీసీ శ్రీదర్,టీఆర్ఎస్ మండల నాయకుడు గటిక మహేష్,వెంకన్న, ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, బీసీ గురుకులంలో పదో తరగతి విద్యార్థులకు టెన్త్ మోడల్ టాలెంట్ టెస్ట్ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు మిస్రీన్ సుల్తానా మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఎలాంటి భయంలేకుండా పరీక్షలు రాయడం కోసం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాసే విధంగా మెలుకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 200మంది విద్యార్థులకు టెస్టు నిర్వహించారు. ఆమె వెంట ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మూలవేణు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదోన్నతులు చేపట్టండి : టీఎస్ యుటిఎఫ్

నవతెలంగాణ-హన్మకొండ

కోర్టు స్టే ద్వారా నిలుపుదల చేయబడిన బదిలీల పదోన్నతుల ప్రక్రియలో ప్రస్తుతం వివాదం బదిలీలవిషయంలో ఉన్నందున పదోన్నతులు చేపట్టి అడహక్ పద్ధతిలో పోస్టింగులు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పదోన్నతులు లేకపోవడం వలన సగటున ప్రతి పాఠశాలలో రెండు ఉపాధ్యాయ ఖాళీలు, అనేక హెచ్ఎం పోస్టులు ఖాళీలు ఉన్నాయని తద్వారా విద్యాప్రమాణాలు మీద ప్రభావం పడుతుండడంతో పాఠశాలలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పదోన్నతులు చేపట్టడం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చునని తెలిపారు. నూతన ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విధుల్లో చేరేం దుకు నియామకాలకు టెట్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.

భాషా పండితులు, పీయిటిల విషయంలో న్యాయవివాదాలు చర్చల ద్వారా పరిష్కరించి వెంటనే పండితుల పదోన్నతులకు ప్రభుత్వ ప్రక్రియ చేపట్టాలని కోరారు. లేనిచో వీరి పదోన్నతి పోస్టుల్లో కోల్పోతున్న సీనియారిటీకి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోస్టుల ముఖ్య మంత్రి హామి మేరకు అన్నింటికీ ప్రమోషన్ లు చేపట్టాలని కోరారు.

'కోరమండల్' ఉపకార వేతనాలు పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కొత్తపల్లి సిరిమల్లి వడ్లూరి భార్గవి, నందిగామ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చిట్టే సౌమ్య, ఈనుగుల అమూల్యలు ఉత్తమ ఫలితాలు సాధించగా విద్యార్థులకు కోరమండల్ ఫర్టిలైజర్ కార్పొరేషన్ స్కాలర్షిప్లను మంజూరు చేయగా వరంగల్ డీఈవో వాసంతి, జిల్లా వ్యవసాయ అధికారి ఉష దయాల్ విద్యార్థులకు స్కాలర్షిప్పు, బహుమతులు అందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోడల్ ఆఫీసర్ ఏ రామస్వామి, యాకుబ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

కేసీఆర్ పాలన అవినీతిమయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన పూర్తిగా అవినీతిమయమైందని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తున్న ప్రజా గోష - బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర స్ట్రీట్‌కార్నర్ మీటింగ్ శుక్రవారం 14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్‌లలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలన ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజల్లో బిజెపికి రోజురోజుకు ప్రజాదారణ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొత్తకొండ రాజు, శక్తి కేంద్రం ఇంచార్జి దామెర అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ కూచన బిక్షపతి, సీనియర్ నాయకులు దండు చక్రపాణి, దామెర సదానందం, ఇల్లందుల కిషన్, కాశెట్టి చందు పటేల్, పిట్ట సరస్వతి, ఒర్సు దేవేందర్, కొమ్ము ఎర్రప్ప, దేవిక, అపర్ణ, ఇందు తరాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్ పనులు ప్రారంభం


నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చౌటుపర్తిలో శుక్రవారం పరకాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే సిసి రోడ్ పనులు పూర్తి చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, ఎంపిటిసి కాకర్ల కౌసల్య సమ్మయ్య, మేకల సతీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కొకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కెర రాజు,పాలకవర్గం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







కడియం ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన సిపిఎం వార్డ్ మెంబర్ కాట సుధాకర్ తల్లి కాట రాజమ్మ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కడియం ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, కడియం ఫౌండేషన్ ప్రతినిధి బానోత్ రాజేష్ నాయక్, సర్పంచులు మంద మల్లేష్, భూక్య పార్వతి రవి, బాదావత్ రవి, ఎంపిటీసి బాదావత్ దేవేందర్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, ముజీబ్ పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-చిన్నగూడూరు

కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెరగకపోవడం వలన పౌష్టికాహారం అందడం లేదాన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది అని, సమస్యను వెంటనే పరిష్కరించి నిర్మాణం త్వరితగతిన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజలను పలకరిస్తూ రేవంత్ రెడ్డి పాదయాత్ర



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జూడో యాత్ర ఉదయం కునూర్ నుండి ఉప్పుగల్లు మీద స్టేషన్‌ఘన్పూర్ వరకు కొనసాగింది. పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ, పలకరిస్తూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉప్పుగల్లులో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ 500 రూపాయలకు ఇస్తామని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. జిపి కార్మికులకు, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, నియోజవర్గ ఇన్చార్జ్ ఇందిరా, అమత రావు, సాంబయ్య,మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి బిక్షపతి, ఎంపీటీసీ సిరబోయిన సంధ్యా శ్రీనివాస్, మాదారం రజిత యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్, నియోజకవర్గ యూత్ నాయకులు రాజేందర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

నూతనంగా ఇండ్ల నిర్మాణం చేస్తున్న యజమానులు నిబంధనలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శుక్రవారం కృష్ణ మందిరం ఒకటో వార్డ్ యందు రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు వెళ్లి మెజర్మెంట్స్ తీసుకోవడం జరిగింది అన్నారు.మీకు ఏమైనా ఇబ్బంది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలన్నారు. ఆన్లైన్లో అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలని, ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్, చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు. లేకుంటే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు చేపట్టామన్నారు.ప్లాస్టిక్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిందని, ఎవరు అమ్మినా, కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ భూసాని రాము, ఏరియా వార్డ్ ఆఫీసర్ కనకరాజు, బిల్ కలెక్టర్లు వెంకట్రావు, నరసయ్య, శంకర్, వెంకన్న, ఉపేం దర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల చాలా బాగుంది : ట్రైనీ కలెక్టర్



నవతెలంగాణ-చిన్నగూడూరు

పరిశుభ్రతతో పాఠశాల చాలా బాగుందని ట్రైన్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించారు. జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నట్లుగా ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అనంతరం అదేవిధంగా నర్సరీ, పల్లె ప్రకతి వనమును సందర్శించారు. వీరి వెంట ఎంపీడీవో శ్యాంసుందర్, బీఆర్ఎస్ నాయకులు మూల మురళీధర్ రెడ్డి, గంగన్న, ఎంపీఓ యాకయ్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, సత్య హరి, శంకర్ నారాయణ తదితరులు ఉన్నారు.

19న ఉచిత నేత్రవైద్య శిబిరం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన సంఘ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు మన్నూరు కోటయ్య, అధ్యక్షుడు సోమారెడ్డి, ప్రధాన కార్యదర్శి యాకూబ్, కోశాధికారి విజయకుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని శరత్ నేత్ర వైద్యశాల సహకారంతో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని తమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఎంపిక చేసిన నేత రోగులకు వరంగల్‌లోని శరత్ నేత్ర వైద్యశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

పోస్టుమార్టం గదిని త్వరలో ప్రారంభిస్తాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను త్వరలో ప్రారంభిస్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీశ్ రాజ్ అన్నారు. శుక్రవారం పిహెచ్‌సీలో నిర్మించిన పోస్ట్ మార్టం గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో దీనిని ప్రారంభస్తామన్నారు. దీని కొరకు స్థానిక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి వరంగల్‌లోని మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ ద్వారా వీరికి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు ఒక బృందం శిక్షణలో ఉందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉప అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ మాట్లాడుతూ దీనికి స్థానిక ఆర్డిఓ రమేష్, ప్రజా ప్రతినిధుల సహకారంతో త్వరలో పూర్తిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మీరజ్, వైద్య దికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లోరిన్ గ్యాస్ లీకేజీ పట్ల ఎమ్మెల్యే స్పందించరా : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

క్లోరిన్ గ్యాస్ లీక్ అయి 200 మందికి పైగా గాయపడిన సంఘటనలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి స్పందించరా..? అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటి అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సురక్షితమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు సురక్షమైన నీటిని అందించాలని కోరారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-గార్ల

పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని ఎస్సై బానోత్ వెంకన్న, ఎఇవో బి.పూల్ చంద్‌లు అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాణాళిక బద్ధంగా విద్యాభ్యాసం చేస్తేఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని, అన్ని పరీక్షలు లాగానే 10వ తరగతి పరీక్షలను భావించి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో తాసిల్దార్ ఈ.రాము, హెచ్‌ఎంలు వెంకట్రావు, ఎం.శివ తదితరులు పాల్గొన్నారు.



దయన్న కాలి గోటికి సరిపోడు రేవంత్ రెడ్డి

ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత విమర్శలకు తావులేదు - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్



నవతెలంగాణ-దేవరుప్పుల

కరువు ప్రాంతమైన పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామ గ్రామాన మంచి నీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎన్నో సంవత్సరాల నుంచి అందుబాటులో ఉన్న ప్రజా నాయకుడు దయన్న అలాంటి ఆయనను టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించడం దయాకర్ రావు కాలిగోటికి కూడా సరిపోడని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నాడు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత విమర్శలకు తావు లేదని రాజకీయాలను రాజకీయంగా హుందాగా నడపాలని రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. ముందుగా మీ పార్టీ అభ్యర్థి పాలకుర్తికి ఎందుకు లేరని అన్నారు. కరువు ప్రాంతమైన ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి ఏ టు జెడ్ పనులను పూర్తి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మా దయన్నదే అన్నారు. ట్రస్టు ద్వారా యువతకు కోచింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి విద్యాభివృద్ధిని అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. జంగా రాఘవరెడ్డి చేసే దొంగ పనులకు రౌడీ వేషాలకు పాలకుర్తి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని, మూడు సంవత్సరాలు నియోజకవర్గంలో కనబడకుండా పోయిన వ్యక్తి పాద యాత్రలో ప్రత్యక్షం అవడం హాస్యాస్పదమన్నారు.

రేవంత్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్

బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుందర్ రాంరెడ్డి

రేవంత్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్ అని ఎన్నారైల దగ్గర కులం పేరు చెప్పి బ్లాక్ మెయిల్ చేసి తెచ్చుకున్న డబ్బులతో టిపిసిసి అధ్యక్ష పదవి కొనుక్కున్నాడని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో చేసింది పాదయాత్ర కాదని 200 కార్లలో 300 మందిని మన వెంట వేసుకొని నోటికి వచ్చినట్టు మాట్లాడడం సరైంది కాదని అన్నారు.ఆరుసార్లు ఎమ్మెల్యేగా,ఒక్కసారి ఎంపీగా గెలిచిన దయన్నను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని అన్నారు.మీ సొంత ఊరు కల్వకుర్తి... మీరు పోటీ చేసింది కొడంగల్‌లో అక్కడ ఓడిపోయి,మల్కాజ్గిరిలో పోటీ చేసే నువ్వు దయన్నను వ్యక్తిగత విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పెయింటర్‌గా జీవితాన్ని మొదలుపెట్టి కోట్లకు ఎట్లా పడగ ఎత్తారు.మీకు ఓటుకు నోటు ఇంకా ఇలాంటి ఎన్నో కేసులు నీకు,నీ వెంట వచ్చిన జంగా రాఘవరెడ్డి పై ఉన్నాయా లేవా అలాంటి కేసులు ఏమైనా మా దయన్న పై ఉంటే నిరూపించగలరు.మీకు దమ్ముంటే పాలకుర్తి నుంచి పోటీ చెయ్ అప్పుడు తెలుస్తుంది. పాలకుర్తి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్,పిఎసిఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి,వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,నాయకులు అలకుంట్ల యాదగిరి,జలంధర్ రెడ్డి, కోతి ప్రవీణ్, వంగ అర్జున్,కారుపోతుల బిక్షపతి,బోందుగుల సోమయ్య, గుండె రమేష్,ఇంటి మల్లారెడ్డి, జక్కుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారం దిశగా ఇందిరమ్మ లబ్దిదారుల ఇండ్ల సమస్య



నవతెలంగాణ-జనగామ డెస్క్

గత 25 రోజుల కాలం నుండి జనగామ పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేస్తున్న ఆందోళనలకు స్పందించిన జిల్లా కలెక్టర్ శివలింగయ్య రెవెన్యూ అధికారులతో సిపిఎం నాయకులతో ఇందిరమ్మ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చర్చలు జరిపి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జోగు ప్రకాష్ సిపిఎం పట్టణ కార్యదర్శి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూగత10 సంవత్సరాల కాలం నుండి ఇండ్ల పట్టాలు పొంది ఇండ్లు లేక కిరాయిల్లో వేలాది రూపాయలు అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారులకు మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల పట్టాలు ఇచ్చి స్థలం చూపించడం మరిచారని ప్రభుత్వ స్థలంలో చిన్న ఇండ్లు నిర్మించుకున్న ఇండ్లనుఅధికారులు తొలగించి వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు నేటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి కాకముందే వార్డుల వారిగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని జిల్లా అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డూరం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఆందోళన చేస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారుల వద్దకు జనగాం ఆర్డీవో మధు మోహన్ మండల తాసిల్దార్ రవీందర్, జనగామ ఎస్ఐ శ్రీనివాస్ వచ్చి వారం రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య, రామవత్ మీట్యా నాయక్, కల్యాణ లింగం, గౌసియా, పొన్నాల ఉమా భవాని, శశిరేఖ, కళ్యాణ్, గణేష్, సురేష్, కనక చారి, భాషపాక విష్ణు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎదురులేని నేత కేసీఆర్ : మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-దేవరుప్పుల

దేశమంతా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటుందని, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుంచడం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని, కెసిఆర్ ఎదురులేని మనిషి అని మంత్రి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కామారెడ్డిగూడెం బస్టాప్ ఆవరణలో చెట్లను నాటారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ అధ్వర్యంలో సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేకుకట్ చేసి అన్నదానం నిర్వహించారు.దేశంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో, గ్రామాలల్లో ఇవాళ పండుగ చేసుకొని సిఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాతనే గ్రామాల్లో ఉన్న ప్రజల్లో మార్పు వచ్చిందని, ఈ మార్పు రాష్ట్రంలో కాకుండా దేశంలో కూడా రావాలని బిఆర్ఎస్ పార్టీ పెట్టారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో పాద యాత్రలు చేసిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వైకాపా అధ్యక్షురాలు షర్మిల తమపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజీనామా చేస్తానని నిరూపించలేక పోతే వారు తమ పదవులకు రాజీనామా చేసి, రాజకీయ సన్యాసం తీసుకోవాలని సవాల్ చేశారు. నేను పెద్దగా చదువుకోక పోయినా ప్రజల మనోభావాలు చదివి ప్రజల అవసరాలను తీరుస్తున్నానని,అభివృద్ధి చేస్తున్నాను. అందుకే ప్రజలు నన్ను అందుకే గెలిపిస్తూ 6 సార్లు ఓటమి లేకుండా ఎమ్మెల్యేగా,1 సారి ఎంపీగా కూడా గెలిపించారని అన్నారు. నీటి కోసం బాబ్లీకి పోయి, పోలీస్‌లతో దెబ్బలు తిన్ననని,గ్రానైట్ సమస్యలపై పోరాడితే, అనంతపూర్‌లో కేసులు పెట్టారని, నేను ఎక్కడ నిలబడ్డా ప్రజలు నన్ను గెలిపిస్తారని అన్నారు. రేవంత్ నీవు నీ కొడంగల్ లో గెలుస్తవా..? అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో మళ్లీ పోటీ చేస్తావా.. నీవు నా గురించి మాట్లాడే వాడివయ్యావా అని హెచ్చరించారు.నీ గురించి నీ కాంగ్రెస్ వాళ్లే మాట్లాడుతున్నారని,నీవు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నాశనమే అవుతుందని. గతంలో 15 సీట్లు గెలిచిన కాంగ్రెస్, ఇప్పుడు 5 సీట్లు కూడా గెలవలేని స్థితికి రేవంత్ వల్లే వచ్చిందని అన్నారు. మాకు వందల ఎకరాల భూములు ఉండే అమ్ముకుంటూ వస్తున్నని తెలిపారు. ప్రజా సేవ చేస్తున్న ఇప్పుడు 100 ఎకరాలు కూడా లేవని,రాజకీయాల్లో మా నాయిన,నేను మచ్చ లేకుండా ఉన్నామని, మీకు మా గురించి మాట్లాడే అర్హత, హక్కులు లేవని,మీ పాద యాత్రను నిలిపి వేస్తామని మా పార్టీ కార్యకర్తలు, ప్రజలు పట్టు పడితే,నేనే వద్దని వారించానని తెలిపారు.నేనే ఒకవేళ అడ్డుకావాలనుకుంటే,మీరు జనగామ జిల్లాలో, పాలకుర్తి నియోజకవర్గంలో తిరిగే వారా..? మీ మీ పాద యాత్రలు చేసే వారా..? అని ప్రశ్నించారు. పిచ్చి పిచ్చిగా మాట్లాడవద్దని, కనీస సంస్కారాన్ని పాటించాలని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బస్వ సావిత్రి మల్లేశం, పల్లా సుందర్ రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ లింగాల ఛైర్మెన్ రమేశ్ రెడ్డి,జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్,వంగ అర్జున్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి,పిఎసిఎస్ డైరెక్టర్లు ఇరుకుల సతీష్,కొత్త జెలెందర్ రెడ్డి,జోగు సోమనర్సయ్యకుతాటి నర్సింహులు,మండల యూత్ అధ్యక్షులు నవీన్,మండల అధికార ప్రతినిధి సుడిగేల హనుమంత్,సర్పంచులు బిళ్ల అంజమ్మ యాదవ రెడ్డి,రెడ్డి రాజుల రమేశ్,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.




చట్ట ప్రకారమే దత్తత తీసుకోవాలి : డీడబ్ల్యూఓ జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమాజంలో ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే చట్టబద్ధంగా తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి అన్నారు. చట్ట ప్రకారం కానీ దత్తత చట్ట విరుద్ధం అవుతుందని చెప్పారు. స్టేషన్ఘన్పూర్‌కి చెందిన దంపతుల ఐదవ సంతానమైన పాపను రాంపూర్ గ్రామానికి చెందిన దంపతులకు నోటరీ ద్వారా దత్తత ఇవ్వడం జరిగింది. ఈ విషయాలు తెలుసుకున్న అధికారులు అంగన్వాడి టీచర్‌తో విచారణ చేయించగా పాప తల్లిదండ్రుల వద్ద లేదని తేలింది. అక్కడి సిడిపిఓ ఫ్లోరెన్స్, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ అధికారికి సమాచారం ఇవ్వగా విచారణ చేసి శుక్రవారం కలెక్టరేట్లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు. ఇరు కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులతో మాట్లాడి పాపను తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళల, పిల్లలు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా అధికారి జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ఉప్పలయ్య మాట్లాడుతూ దత్తత అనేది చట్టం ప్రకారం తీసుకోవాలని, చట్టం విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను ఇచ్చిన తీసుకున్న నేరం అవుతుందని చెప్పారు. చట్ట విరుద్ధంగా దత్తత తీసుకున్న పిల్లలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని, పిల్లలకు తమ తల్లిదండ్రుల వద్ద పెరిగే హక్కు ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను పోషించలేని దుస్థితి ఉంటే ప్రభుత్వానికి అప్పగించాలని, అటువంటి వారి వివరాలు చాలా గోప్యంగా ఉంచుతామన్నారు. పిల్లలు లేని వారు తమను సంప్రదిస్తే తామే చట్టబద్ధంగా దత్తత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కవిత, బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, చైల్డ్ లైన్ పద్మావతి నాగరాజు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-జనగామ డెస్క్

మండలంలోని బండ్ల గూడెం కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు మోడల్ పేపర్స్‌తో పాటు స్టడీ మెటీరియల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించేందుకు పట్టుదలతో శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరితహారం సరిపడా మొక్కలు సిద్ధం చేసుకోవాలి



నవతెలంగాణ-జనగామ డెస్క్

వచ్చే హరితహారం కార్యక్రమానికి సరిపడేలా నర్సరీలలో మొక్కలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మందారం గ్రామంలో హరితహారం, నర్సరీలను, కంటి వెలుగు క్యాంపులను జిల్లా కలెక్టర్ శివలింగయ్య సందర్శించి పరిశీలించారు. గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీలను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. వచ్చే హరితహారానికి సరిపడా మొక్కలను సిద్ధంగా ఉంచాలని నర్సరీల నిర్వహణ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయన అన్నారు. అనంతరం జనగామ మండలం పెంబర్తిలో కంటి వెలుగు క్యాంపులు పరిశీలించి మాట్లాడాతూ పరీక్షలను బట్టి డిమాండ్ కనుగుణంగా కళ్లద్దాలను సిద్ధం చేయాలని పరీక్షల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, జనగామ తాసిల్దార్ బి.రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని, స్థానిక పాలకులను హెచ్చరిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణిలు అన్నారు. గురువారం రాత్రి క్లోరిన్ గ్యాస్ అయిన ప్రాంతాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లోరిన్ లీకైన ప్రాంతంలో సిలిండర్ ఎన్ని సంవత్సరాల నుండి ఉంటుందని దాని తరలింపులు నిర్లక్ష్యం ఎంత అని ప్రశ్నించారు. తగిన విచారణ చేసి సంబంధిత బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కిసాన్ సెల్ జనగామ పట్టణ అధ్యక్షుడు మోటి శ్రీనివాసు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీద్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ పిట్టల సతీష్, మైనార్టీ సెల్ నాయకులు షరీఫ్ ఇతరులు పాల్గొన్నారు. అంతకు ముందు పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



మహాశివరాత్రికి భారీగా ఏర్పాట్లు

చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని శివాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చైర్మన్ పట్టణంలోని 12వ వార్డులో మార్కండేయ గుడి వద్ద మహాశివరాత్రి వేడుకల సందర్భంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు శుక్రవారం పరిశీలించారు. గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు చేశారు. అలాగే ఇండ్ల ముందు రోడ్డు పై ఉన్న మెటీరియల్స్‌ను తొలగించాలని స్థానిక ప్రజలకు సూచించారు. అలాగే పట్టణంలో అన్ని శివాలయాల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డులో రజక భవనంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ స్థానిక కౌన్సిలర్ జనార్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

జనగామ డెస్క్ : మహాశివరాత్రి పర్వదినం పురష్కరించుకొని మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ వీరభద్ర స్వామి ఆలయము (వీరన్న గుట్ట) వద్ద స్వామి వారి కల్యాణ మహోత్సవం జరురుగుతుందని వీరభద్ర స్వామి భక్త మండలి (వీరన్నగుట్ట) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ,మండల ప్రజలు, ప్రజా ప్రతిని ధులు, భక్తులు అధిక సంఖ్యలో స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

అనుమతి లేని కలుపు, పురుగు మందులు అమ్మకూడదు

మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు శోభన్ బాబు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలలో అనుమతిలేని కలుపు మందులు, పురుగు మందులు, లైసెన్సులో పొందుపరచని పురుగు మందులు, నాసిరకం బయో మందులు అమ్మకూడదని, షాపులో నిల్వ ఉంచకూడదని మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు శోభన్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు రైతులకు నాణ్యమైన ఎరువులు,విత్తనాలు ఇవ్వాలని విధిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతీ దుకాణదారుడు విధిగా లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాండం తొలిచూపు, జింక్ లోపం ఉందని రైతులు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే



నవతెలంగాణ-గార్ల

విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లి దండ్రులు కన్న కలలను సాకారం చేయాలని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్, స్పోర్ట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ జిల్లాలో గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఇటీవల విడుదలైన జెఈఈ, మెయిన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చదవటానికి అనేక రకమైన కోర్సులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినీ, విద్యార్థులకు అందుబాటులో సైన్స్, కామర్స్, ఆర్ట్స్, ఫార్మసీ, కంప్యూటర్ కోర్సులు ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి, పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో బహుకరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆనంద్ కుమార్, డాక్టర్ కె.సురేష్, జోగయ్య నాయక్, రవీందర్, సోమన్న, టీ.నాగేశ్వరరావు, శ్రీనివాస్, ప్రసాద్ రావు, సుజాత, పి.నాగేశ్వరరావు, స్రవంతి, నాన్ టీచింగ్ స్టాఫ్, విమల, అంబేద్కర్, రాజశేఖర్, బి.కస్నానాయక్,రాజ్ కుమార్ జాదవ్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని చింతోని గుంపు గ్రామానికి చెందిన ఈసం సతీష్, కల్యాణిల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యాక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు చింతా వెంకటరమణ, స్వరూపా, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, నందగిరి భద్రయ్య, బోయిని లింగయ్య, మద్దనూరు లింగయ్య, పోతుగంటి సుమన్, పెద్దినేని వెంకటేశ్వరరావు, తొట్టి అశోక్ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రాథమిక పాఠశాల ధర్మాపురం నందు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఐదవ తరగతి విద్యార్థులు పాఠశాల సిబ్బందిగా మారి రోజువారి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. బొబ్బల మైథిలి మండల విద్యాధికారిణిగా, దీక్షిత్ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా, రక్షిత్ వ్యాయామ ఉపాధ్యాయునిగా, కిరణ్,శ్రీతేజ,చందు,నిఖిల్,సిరి, భూమిక,కళ్యాణి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ అధికారి ఉపేందర్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని,నేడు పాఠశాలలో విద్యార్థులు పొందిన అనుభవాలను గుర్తుంచుకొని భవిష్యత్తులో మంచి నాయకులుగా, అధికారులుగా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బజ్జూరి అశోక్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నూకల భారతమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముడిదె రాము, ఉపాధ్యాయులు చల్ల విజయపాల్ రెడ్డి, ధరావత్ సరిత పాల్గొన్నారు.

దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలో....

దేవరుప్పుల ప్రాథమిక పాఠశాలలో స్వయం సపరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఇందులో మండల విద్యాధికారిగా బోనగిరి కీర్తి, ప్రధానోపాధ్యాయురాలుగా భువనగిరి సిరి చందన, ఉపాధ్యాయులుగా ప్రణవి, రిషిత, శిల్పా, శ్రీ నిత్య, సాధ్వి, విగ్నేష్, రాజు, నవీన్, యశ్వంత్, రాహుల్, రఘుపతి, లక్ష్మీపతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబాటి అంజయ్య ఉపాధ్యాయులు ఉమారాణి,వసుంధర, సోనీ పాల్గొన్నారు.



నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ 49 డివిజన్ లో 160 కేవిఎ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించినట్లు స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మనసరాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక 49 డివిజన్ ఆర్ట్స్ కళాశాల, పోచమ్మ గుడి దగ్గరలో సమ్మర్ కరెంట్ లోడ్ ఎక్కువగా ఉండడంతో లోడ్ రిలీఫ్ కోసం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని కార్పొరేటర్ మానస రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్ కుమార్, ఎస్ ఎల్ ఐ మహ్మద్ అలీ, ఎల్ఐ రమేష్‌బాబు, ఎల్ఎంలు సమ్మయ్య, శైలేందేర్ రెడ్డి, ఎఎల్ఎం భాస్కర్, జేఎల్ఎం శివ రాజు, సిఎల్ సురేష్, డిపార్ట్‌మెంట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.





తిరుగుపట్నంతో ముగిసిన ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని పద్మశాలి కులానికి చెందిన బాసాని వర్గీయులు ప్రతి ఐదు ఏళ్లకోసారి నిర్వహించే ఈదమ్మ ఎల్లమ్మ ఉత్సవాలు శుక్రవారం తిరుగు పట్నంతో ముగిసాయి. ఈదమ్మ ఎల్లమ్మ ఆలయం ముందు ఒగ్గు పూజారులు తిరుగు పట్నం చేసే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకు తీర్థం పంచిపెట్టారు. ఈ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ పేరుపేరునా కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బాసాని సదాశివుడు, చంద్రమౌళి, శ్రీనివాస్, విద్యాసాగర్, దామోదర్, వెంకటపతి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

హనుమకొండ జిల్లా వడ్డెపల్లిలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటనారాయణ శుక్రవారం ప్రారంభించారు. రైతుల సమస్యలు తెలుసుకొని, పాడిపశువుల ప్రా ముఖ్యతను, యాజమాన్య పద్ధతులను, పాలకు పెరుగుతున్న డిమాం డ్ గురించి వివరిస్తూ వాటికి సంవత్సరానికి ఒక దూడ జన్మించేవిధంగా, ఎలాంటి గర్భకోశ సమ స్య రాకుండా అవగాహన కల్పించి మందుల సరఫరా చేశారు. స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పశువులలో గర్భకోశ వ్యాధులను గుర్తించి, వాటికి తగు వైద్యం చేసి, చూడి పరీక్షలు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్, రాకేష్, యాదలక్ష్మి, కొమురయ్య, వంశీ పశువులకు వైద్యసేవలు అందించారు. రైతులు బిక్షపతి, తోట నవీన్, అశోక్, సంపత్‌రెడ్డి, అజ్జు, కటకం నవీన్, మిడిదొడ్డి బిక్షపతి, వేణు, రవిచందర్, దుర్గారాజు, సాంబయ్య, సునీల్, రమేష్, రాజశేఖర్, ఫిరోజ్, నాగరాజు, అజయ్, విక్రం మరియు ఇతర రైతుల పశువుల కు వైద్యం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



నవతెలంగాణ-దామెర

దామెర మండలం లోని ఊరుగొండ కెనాల్ బ్రిడ్జి వద్ద స్కూటీని కారు ఢీకొనడంతో గాయపడిన దుర్గం పేటకు చెందిన మోతేసంతోష్ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మత్స్య సొసైటీ ఎన్నికల షెడ్యూలు విడుదల

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఎన్నికల షెడ్యూల్‌ను శుక్రవారం ఎన్నికల అధికారి విజయభాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23 వరకు నామినేషన్ లు స్వీకరించబడుతుందని, 24న నామినేషన్లు పరిశీలించి, అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు జాబితా ప్రకటించ నున్నట్లు తెలిపారు. 25న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, తదనంతరం అదే రోజు ఎన్నికల చిహ్నాలతో తుది జాబితా ప్రకటించబడునని తెలిపారు. మార్చి 2న ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఎన్నికలు నిర్వహించబడునని, అదే రోజు మధ్యాహ్నం 1:30 కు ఓట్ల లెక్కింపులు చేసి ఎన్నికల తుది ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు విధిగా తమ కుల దవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, సంఘ సభ్యులు బలపరిచిన అభ్యర్థులు మాత్రమే పోటీలో అర్హులని తెలిపారు. షెడ్యూల్ కులాలకు, తెగలకు చెందిన వారు 500, వెనుకబడిన తరగతుల వారు 750, ఇతరులు 1000 రూపాయలు నామినేషన్ రోజు చెల్లించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేవారు తప్పనిసరిగా తమ ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల రోజు కోవిడ్ నియమ నిబంధనలు పాటించాలని ఎన్నికల అధికారి విజయభాస్కర్ తెలిపారు. ఎన్నికలను పెద్దకోడపాక రైతు వేదికలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

బైకు అదుపు తప్పి యువకుడు మృతి



నవతెలంగాణ-నడికూడ

హుజరాబాద్ మండలం ఇప్పల్ నర్సింగాపూర్‌కు చెందిన గాజు తిరుపతి కుమారుడు సాయికుమార్ (22) బొల్లికుంట వాగ్దేవి కాలేజీలో ఇంజనీరింగ్ బీటెక్ సెకండియర్ చదువుకుంటూ తన స్నేహితులతో పోచమ్మ మైదాన్ వరంగల్‌లో నివాసం ఉంటున్నాడు. సాయికుమార్ చిన్ననాటి స్నేహితులు నడికూడ మండలం కౌకొండ, కంఠాత్మకూరు గ్రామాల మిత్రులు భరత్ రెడ్డి, శివ, ఎండి. సైలానిపాషాలను కౌకొండ గ్రామంలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో కొంతసేపు కలిసి మాట్లాడుకుని తన మిత్రుడి ఇంటివద్ద భోజనం చేసి మిత్రులను దింపడానికి ద్విచక్ర వాహనం పై అతివేగంతో వెళ్లడంతో కౌకొండ మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కాలువలో పడిపోయాడు. వెంటనే స్నేహితులు గమనించి సాయికుమార్‌ను చికిత్స నిమిత్తం పరకాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలు కావడంతో మతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న దామెర ఎస్సై అనిల్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు సాయికుమార్ మృతదేహాన్ని అప్పగించినట్లు దామర ఎస్సై తెలిపారు.

నేడే మహాశివరాత్రి

శివకళ్యాణానికి ముస్తాబైన ఆలయాలు



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ప్రముఖ ఆలయాలు మల్లికుదుర్ల గ్రామ పరిధిలోని శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి, మండల కేంద్రం వేలేరులోని రుద్రరామే శ్వరాలయం, కమ్మరిపేటలోని పురాతణ కోటిలింగాల గుడులలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివ కళ్యాణానికి విద్యుత్ దీపాల అలంకరణతో పాటు ఏర్పాట్లు చేసారు. శ్రీ గట్టుమల్లిఖార్జున స్వామి ఆలయంలో ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు, వేలేరులోని రుద్రరామేశ్వరాలయం, కమ్మరిపేటలోని కోటిలింగాల గుడులలో ఆలయకమిటీల ఆధ్వర్యంలో శివ కళ్యాణానికి ఏర్పాట్లు చేసారు. మహాశివరాత్రిరోజు శివకళ్యాణానికి హాజరై అనంతరం లింగోద్భవన కాలంలో స్వామి వారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని ఆలయ అర్చకులు సత్యానా రాయణశర్మ, వినయ్ శర్మ, పరమేశ్వర శర్మ, ఆలయ, ఒగ్గు పూజారులు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జక్కుల అనిత రమేష్ అన్నారు మండల కేంద్రం భీమదేవరపల్లిలో కంటి వెలుగు ప్రోగ్రాంను ఆమె శుక్రవారం ప్రారంభించారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి కంటి వెలుగు పై అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్ స్వాతి ఎంపీటీసీ రమాదేవి ఉపసర్పంచ్ పోలురమేష్, మెడికల్‌ఆఫీసర్ ఎస్‌డి.రహీం ఎంపీహెచ్ ఈఓ కె.ఎల్‌ఎన్.స్వామి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన దంపతులకు కీర్తిరెడ్డి ఆశీర్వాదం

శాయంపేట : మండలంలోని పెద్దకోడ పాకకు చెందిన కొడపాక స్వామి సునందల వివాహ రిసెప్షన్ శుక్రవారం జరిగింది. ఈ వేడుకలకు బిజెపి అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆమెవెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు తాటికొండ రవి కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, కోశాధికారి కుక్కల మహేష్ పాల్గొన్నారు.

దక్షిణ కాశీగా మెట్టుగుట్ట

శివరాత్రి, సీతారాముల కళ్యాణ వైభోగ ప్రాముఖ్యత

నవగుండాలు, దొంతులమ్మ గుండ్లతో ప్రత్యేకత





నవతెలంగాణ-కాజీపేట

దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన నాటి మణిగిరి నేటి మెట్టుగుట్ట దేవాలయం, శివకేశవులు ఒకేస్థలంలో కొలువుదీరిన పుణ్యక్షేత్రం శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి దేవస్థానం. క్రీస్తుశకం 950లో వెంగి దేశ చాళుక్యరాజులు పరిపాలన అనంతరం మణిగిరిప్రాంతం కాకతీయరాజులు చేజి క్కించుకున్నారని, కొరివి శాసనాల ద్వారా చరిత్ర తెలుపుతుంది. కాకతీయుల కాలంలో మెట్టుగుట్ట ప్రాంతాన్ని మణిగిరిగా పిలిచేవారు.కాజీపేట రైల్వేస్టేషను రెండు కిలోమీటర్ల దూరంలో వరంగల్ నుంచి హైదరాబాద్ ప్రధాన రహదారికి ఆనుకుని మడికొండ గ్రామంలో పెద్దగుట్ట పై చారిత్రాతక చరిత్ర గల ఓరుగల్లు చరిత్రలో మెట్టుగుట్ట ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది. మెట్టుగుట్ట పై రామలింగేశ్వర స్వామి తోపాటుగా సీతారామచంద్రస్వామి కొలువుదీరి ఉన్నారు. దేవాలయం కాకతీయ రాజులు నిర్మించారు. శివాలయ పుణ్యక్షేత్రంతోపాటు నవ గుండాలు ప్రత్యేకంగా మెట్టుగుట్టగా ప్రాచుర్యం పొందింది.

మెట్టుగుట్టపై సీతారామచంద్రస్వామి, శివాలయంలతో పాటు నవగుండాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. నవగుండాల్లో పాలగుండం, జీడిగుండం, కన్నుగుండం, కత్తిగుండం, బ్రహ్మగుండం, రామగుండం, గిన్నెగుండాలు ప్రసిద్ధిమైనవి. వీటిలో పాలగుండాన్ని సర్వరోగ నివారిణిగా, పాప వినాశనిగా భక్తులు కొలుస్తారు. వీటికి పాతాల ఊట కలదనేది అంటుంటారు. జీడి గుండం(వరసిద్ధి) గుండం సంతానార్థులైన స్త్రీలు వరసిద్ధి పొందుతారనే నమ్మకం భక్తుల్లో ఉంది. నవగుండాల్లో పాలగుండం నుంచి కాశికి అనుసంధానం ఉందనేది చరిత్ర, భక్తులు చెబుతుంటారు. వీటితో పాటు భీముని పాదముద్రలు జీడిగుండం పక్కనే దర్శనమిస్తాయి.

దొంతులమ్మగుండ్లతో మెట్టుగుట్ట ప్రాముఖ్యత కాకతీయ రాజులు నిర్మించిన మెట్టుగుట్టపై శ్రీ మెట్టు రామలింగేశ్వరాలయంతో పాటు దొంతులమ్మ గుండ్లు మెట్టుగుట్ట ప్రాముఖ్యతను చాటుతాయి. మెట్టుగుట్ట ప్రాముఖ్యతను చాటుతాయి. ప్రాముఖ్యతను చాటుతూ భక్తులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చరిత్ర తెలిపిన పురాణాల ప్రకారం భీముడి భార్య హిడింబీ గచ్చకాయలు ఆడుకుంటూ వాటిని ఒకదానిపై ఒకటి పేర్చి గటోర్గజునికి జన్మనివ్వడం ఇక్కడే జరిగినట్లు ఈ ప్రాంతంలో ప్రచారంలో ఉన్న ప్రత్యేకత. దొంతుల మ్మ గుండ్లలో శిఖరాల్లోని ఒక శిఖరం ఐదు, మరో శిఖరంలో నాలుగు చొప్పున పెద్ద శిలలు ఒక దానిపై ఒకటి పేర్చినట్లుఉంటాయి. 15 కిలోమీటర్ల దూరం మేరకు చూపరులకు చూసేందుకు ఆకర్షణగా దొంతులమ్మ గుండ్లు నిలుస్తున్నాయి.

శివరాత్రి, సీతారామ కల్యాణ వైభోగం

మడికొండలోని మెట్టుగుట్టపై శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి దేవస్థానం శివరాత్రి, సీతారామ కల్యాణ వైభోగములను చూసేందుకు విశేషంగా భక్తులు హాజరవుతారు. శివరాత్రినాడు శివపార్వతుల కల్యాణం, శ్రీరామనవమి రోజు సీతారామ కల్యాణం కన్నుల పండవుగా నిలుస్తుంది. వివిధ ప్రదేశాల నుంచి పర్యాటకులకు శివరాత్రి, శ్రీరామనవమి రోజు మెట్టుగుట్టకు చేరుకుంటారు. భక్తి శ్రద్ధలను పూజలను ఆచరించి మొక్కులు చెల్లించుకుంటారు. జ్ఞాన సరస్వతిదేవి ఆలయాన్ని సైతం నిర్మించడం జరిగింది. చారిత్రాత్మక చరిత్ర గల ఓరుగల్లు నగరంలోని దక్షిణ కాశిగా పిలువబడే మెట్టుగుట్ట పర్యాటకంగా అభివృద్ధి చెందాలని ఆశిద్దాం. అభివృద్ధి కోసం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తే రానున్న రోజుల్లో పర్యాటక ప్రాంతంగా వెలుగొందే అవకాశం ఉంది..

ఘనంగా శివరాత్రి ఉత్సవాలు..

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మేట్టుగుట్టపై తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలు నర్వహిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్ళు భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. పోలీసు భారీ బందోబస్తు మధ్య ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. తొమ్మిదో రోజు శివపార్వతులను మడికొండ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించనున్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయింపు..

పెట్టుకుంటా దవాలయాన్ని మరో యాదాద్రి రీతిలో తీర్చిదిద్దడానికి స్థానిక శాసనసభ్యులు ఆరూరి రమేష్ మెట్టుగుట్ట దేవాలయ కమిటీ సభ్యులు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దేవస్థాన నిధుల నుండి రూ.6.98 కోట్ల రూపాయలతో దేవాలయ ప్రాకార మండపం రాజగోపురం నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారు.

వచ్చే ఏడాది కల్లా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగనుంది. అతిత్వరలో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయానికి మరింత విశిష్టత చేకూర్చాలు ఉన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు దాదాపు లక్షకు పైగా భక్తులు ఆలయాన్ని సందర్శించారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు పోలీసుల సహకారంతో ఉత్సవాల ఏర్పాట్లు చేసినట్లు, భక్తులకు దర్శనానికి క్యూలైన్లు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసుల సహకారంతో భారీ ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ దువ్వ నవీన్ అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు దైవ దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్



నవతెలంగాణ-ధర్మసాగర్

చదువుకుంటే బతకగలం, భవిష్యత్‌ను జయించగలంఅని జాతీయ సాంకేతిక విద్యాసంస్థ పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మండల 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రమతో మేధస్సుతో ఏర్పడిన జ్ఞానంతో నిర్మితమైన సమాజంలో జీవిస్తున్నామని ఆ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యత విద్యార్థులదే అని అన్నారు. ఆసక్తులు అభిరుచుల మేరకు ఉన్నత విద్యా కోర్సులను ఎంపిక చేసుకోవాలని కోరారు.నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు నిరంతర అధ్యయనం చేయాలని అన్నారు.ఈ సదస్సులో నిట్ పూర్వ విద్యార్థుల సంఘము150 మంది విద్యార్థులకు 50వేల విలువ గల అల్ ఇన్ బుక్స్ ని అందచేశారు.ధర్మసాగర్‌జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉన్నత విద్య పొందడానికి కావాల్సిన సహకారాన్ని ఇస్తామని ప్రకటించారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన భోధన, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ,యన్ సి సి,క్రీడా మైదానం వంటి అనేక నమూనా సౌకర్యాలనుకలిగిఉన్న ధర్మసాగర్ జూనియర్ కళాశాలలో చేరాలని పిలుపు ఇచ్చారు. సమాజానికి తిరిగి చెల్లించు వెలుగులో సామాజిక సేవ అందిస్తున్న నిట్ అలుమిని వరంగల్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో నిట్ అలుమిని కార్యదర్శి ప్రొఫెసర్ వేణు వినోద్ ,లయన్స్ క్లబ్ హన్మకొండ ఆత్మీయ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, అధ్యాపకులు కర్ణాకర్, జ్యోతి, అశోక్‌కుమార్, బాబురావు, గణేష్, సదానందం, నిర్మల, ధర్మప్రకాష్, వేణుగోపాల్, రజని, అశోక్, శ్రీకాంత్‌లు తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన పార్టీల నేతలు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల స్థానిక పోలీస్‌స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ బండారి కుమార్‌ను సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు పర్వతగిరి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు, టిఆర్ ఎస్వి నాయకులు వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐ కుమార్ వారితో మా ట్లాడుతూ శాంతి భద్రతలకు సహకారం అందించాలని కోరగా పోలీస్‌వారు చేపట్టే కార్యక్ర మాలకు, శాంతిభద్రతలకు ఎల్లవేళలా సహకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యా కుమార స్వామి,నియోజకవర్గ ఓబిసి కోఆర్డినేటర్ బయ్యా తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,అలవాల రవి,బరుపట్ల కిరీట్టి, వెంకటేశ్వర్లు,రమేష్,బరుపట్ల అయోధ్య, రాజు,గుండెబోయిన శ్యామ్,వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి కడబోయిన రవి యాదవ్, ప్రసాద్,లక్ష్మణ్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, యూత్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి : మాజీ మంత్రి జీవీఆర్



నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామరావు విమర్శించారు. శుక్రవారం వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ప్రజా గోస - బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతిలో నలిగిపోతుందనిమండిపడ్డారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు.

అవినీతిలో కల్వకుంట్ల కుటుంబం కూరుకుపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో దళిత బంధులో అర్హులుగా ఎంపిక చేయిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు ఇష్టారాజ్యం గా లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నారన్నారు. శాలపల్లి గ్రామానికి ఒక్కడబుల్ బెడ్‌రూం కూడా రాలేదుఅని విమర్శించారు. గ్రామంలో చాలా మందికి ఆసరా పింఛన్లు రావడం లేదన్నారు.

అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ గురిజాల వీరన్న, మండలప్రధానకార్యదర్శి, ముద్దసాని వీరన్న, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు కీర్తి సురేష్, దళిత మోర్చ మండల అధ్యక్షులు వెంకట స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మాలోతు రాజు, మారుపాక వెంకటేష్, బూత్ అధ్యక్షులు మండల రవి, అందె యాదగిరి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకులు ప్రజల గుండెల్లో ఉంటారు

కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజా సేవకులు ఎప్పుడు ప్రజల గుండెల్లో ఉంటారని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం పలువురి సన్మానకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీమెంబర్‌గా ఎన్నికైన కందుకూరి సంజీవ్, నంది అవార్డు గ్రహీత ఆర్టిస్ట్ రాజు, మున్సిపల్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ భాషానాయక్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్‌లను మున్సిపల్ కార్పొరేషన్ జవాన్ లు బిక్షపతి, సుజాత, నాగరాజుతో పాటు పారిశుద్ధ్య కార్మికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కిరన్,సారయ్య,రాజు,బీజేపి సీనియర్ నాయకులు మారెపెల్లి రాంచంద్రా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆరెపెల్లి శ్రవణ్ పాల్గొన్నారు.

ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా అభివృద్ధి సున్నా

రోడ్డు, రవాణా సౌకర్యం లేక గ్రామస్తుల అవస్థలు

కూలడానికి సిద్ధంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనం

కన్నారం ప్రగతిని పట్టించుకునే నాథుడే లేడు



నవతెలంగాణ-వేలేరు

హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని ఓ మారుమూల గ్రామం కన్నారం. గతంలో కరీంనగర్ జిల్లాలోని భీమదేవరపల్లి మండల పరిధిలో ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తజిల్లాలు, కొత్త మండలాలు ఏర్పాటు చేసిన తర్వాత హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో కలిసింది. కరీంనగర్ నుండి చూసినా, హనుమకొండ నుండి చూసినా కూడా మారుమూల గ్రామమే.ప్రస్తుతం నియోజకవర్గపరంగా చూస్తే ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, మండలం పరంగా చూస్తేస్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండరాజయ్య. గ్రామానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు, బస్సుల సౌకర్యం లేక తీవ్ర అవస్థలు...

కన్నారం గ్రామం నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రోడ్డు, బస్సుల సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కన్నారం, ఇచ్చుల్లపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో సుమారు 8 నుండి 10 కిలోమీటర్లు మేరా గుంతలరోడ్లే ఉన్నాయి. బీటీ రోడ్డు వేయాలని ప్రజాప్రతినిధులకుఎంతమొర పెట్టుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఏదైనా పని నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పీహెచ్‌సీ, పోలీసుస్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లాలంటే రవాణా సౌకర్యం, బస్సు సౌకర్యం లేక ఆటోలకు వెళ్లాలంటే వందలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సివస్తుంది గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

శిథిలావస్థలో జీపీ కార్యాలయం

కన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇటివలే కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని రేపో మాపో కూలడం ఖాయం అన్నట్టుగా ఉంది. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని 1956 లో నిర్మించారని ఇప్పటికీ 66సంవత్సరాలు అయిందని గ్రామస్తులు చెపుతున్నారు. గతంలోనే కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా, గ్రామంలో ఉన్న అనవసర రాజకీయాలతో పంచాయతీ భవనం నిర్మాణానికి నోచుకోలేదని గ్రామస్తులు తెలిపారు.

ఆదర్శ గ్రామమంటే ఇదేనా...?

గతంలో కలెక్టర్ ఆమ్రపాలి ఉన్నప్పుడు కన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించారని, ఆదర్శ గ్రామంలో బీటీరోడ్లు, బస్సు సౌకర్యాలు, గ్రామ పంచాయతీ భవనం లేని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎలా ప్రకటించారని అంటున్నారు. కేవలం పరిశుభ్రత విషయంలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించారని తెలిపారు. గ్రామాన్నిఅభివృద్ధి చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇద్దరు ఎమ్మెల్యేలు చొరవ చూపాలి

కన్నారం గ్రామంలో రోడ్లు, రవాణా సౌకర్యాలు, ఇతర ప్రధాన సమస్యలు పరిష్కరించడానికి ఇద్దరు ఎమ్మెల్యేలు చొరవ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో గ్రామాలను అభివద్ధి చేస్తున్న మాదిరిగానే కన్నారం గ్రామాన్ని కూడా అభివద్ధి చేయాలని కోరుతున్నారు.

ఇచుల్లపల్లి దళితులకు పంపిణీ చేయాలి

కన్నారం గ్రామ పంచాయితీ ఆవాసం ఇచ్చుల్లపల్లి గ్రామంలో దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని 3 తరాలుగా డిమాండ్ చేస్తున్నా వారిగోడును ఇటు అదికారులు గాని, నాయకులు పట్టించుకోక పోవడం విడ్డూరం. ఇటీవల పెత్తందారులు,నాయకులు చేసుకున్న దొంగ పట్టాలు రద్దు చేసి తమకు పట్టాలు ఇవ్వాలని దళితులు కోరుతున్నారు.దళితులకు అండగా వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ కమిటీ సభ్యు లు బి.ప్రసాద్ ఇచ్చుల్లపల్లిదళితుల పక్షాన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం పోరాడుతుంది.

కటాక్షపూర్‌లో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన సీఐ



నవతెలంగాణ-ఆత్మకూర్

మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పక్కాగా పకడ్బందీ ఏర్పాట్లతో పాటు భక్తులకు సరిపడ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి అన్ని రకాల ఏర్పాట్లను కల్పిస్తున్నట్లు సీఐ బండారికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కటాక్షపూర్ గ్రామంలోరామలింగేశ్వర స్వామి, కోటగండ్లు, తదితర శివాలయాలను సందర్శించి శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున భక్తులు రద్దీగా ఉండే దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా సరిపడా పోలీసుల వ్యవస్థ ఉంటుందని అన్నారు. సర్పంచ్ మచ్చిక యాదగిరి ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆదర్శ లా కళాశాల విద్యార్థులు


నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను ఆదర్శ లా కాలేజి విద్యార్థులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదర్శ లా కాలేజ్ స్టూడెంట్స్ అడ్వకేట్స్ అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అంతా కలెక్టర్ సిక్త పట్నాయక్ కలిసి తమ కాలేజీ ఫ్రెషర్స్‌పార్టీ ఈనెల27 సోమవారం అంబేద్కర్ భవన్ హన్మకొండలో నిర్వహించు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం డానియల్, గన్ను సురేందర్, మాడపాక సందీప్, కత్తి వినయ్, రామా అనూష, అభిషేక్ కాశమళ్ళ, దాసరి లోకేష్ చంద్ర, తాళ్లపల్లి సువర్చల, భరత్ కుమార్ పాల్గొన్నారు.









అసత్య ఆరోపణలు సరికాదు : ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తూ, ఓటమి ఎరుగని నాయకుడిగా పేరుగాంచిన మంత్రి దయాకర్‌రావుపై అసత్య ఆరోపణలు సరికాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్రలో రేవంత్ రెడ్డి, షర్మిలలు మంత్రి ఎర్రబెల్లి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి వాళ్లకు లేదని, ఖబర్దార్ అని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి ఎర్రబెల్లిని విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సోమనరసింహారెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, జనగాం సత్యనారాయణ, కనుకుంట్ల వెంకన్న, సలిదండి సుధాకర్, బోనగిరి లింగమూర్తి, కాసాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తి ప్రదాత : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

సంత్ సేవాలాల్ స్ఫూర్తి ప్రదాత అని మంత్రి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని, హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలిపిన గొప్ప మహనీయుడని కొనియాడారు. తండాలను పంచాయితీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణాన్ని, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సంత్ సేవలల్ కో-కన్వీనర్ రవి రాథోడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, శ్రీరామ్ సుధీర్, ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, వెంకన్న, పటేల్ నాయక్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రజల సర్వతో అభివృద్ధికి కృషి చేస్తూ అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ రిలీజ్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల ప్రజల హృదయంల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. కెసిఆర్ ఆరోగ్యమే తెలంగాణ ప్రజల ఆకాంక్ష అనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, తేళ్ల శ్రీను, యాళ్ల మురళీధర్ రెడ్డి, గోగుల రాజు, గుండా రాజశేఖర్, చిట్యాల జనార్ధన్, గుగులోత్ బాలు, డౌలగర్ శంకర్, కర్పూరపు గోపి, చల్లాల యాకయ్య, అంబాల శివ, శంకర్ మెస్త్రి, వెంకట్రామ్ పాల్గొన్నారు.

మల్యాల పీహెచ్సీలో పండ్ల పంపిణీ

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా టీఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పమ్మి నాగ బ్రహ్మాచారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మొక్కలు నాటి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్, టీఎన్జీవో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శులు జ్యోతి, టీఎన్జీవో సిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీలక్ష్మి తాహుర, నరసయ్య కిషోర్, డాక్టర్ శ్రీనివాస్ పాలొన్నారు.

జఫర్‌గడ్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్, సర్పంచులు గోనె జయపాల్ రెడ్డి, మంద మల్లేష్, గాదెపాక అనిత సుధాకర్ బాబు, భూక్య పార్వతి రవి, బాదావత్ దేవి రవి, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, ఎంపీటీసీ బాదావత్ దేవేందర్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుమకంటి నాగరాజు, మండల అధ్యక్షులు యాట అశోక్, కసర బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికి రోల్ మోడల్

జనగామ డెస్క్ : కేసీఆర్ పాలన దేశానికి రోల్ మోడల్ నిలిచిందని రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న అన్నారు. సీఎం కేసీఆర్ 69జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం కేక్‌కట్ చేసి, అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రతి ఇంటికి అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. దేశానికి సరికొత్త అభివృద్ధి నమూనాను అందించడంలో సీఎం కేసీఆర్ సమర్థుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ క్రిష్టారెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, చిల్పూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, ఎంపిటిసి రజాక్ యాదవ్,సర్పంచ్ నాగరబోయిన మనెమ్మా యాదగిరి, కోతి రేణుక రాములు, జీడి ప్రసాద్, పొన్న రాజేష్, పల్లె రవీందర్, జీడి ప్రసాద్, నరేందర్, నీరటి ప్రభాకర్, బూర్ల రాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సూచనల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమ నేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్, జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, మండల ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా రైతు కమిటీ సభ్యులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ సభ్యులు భానోత్ శ్రీను, ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, సర్పంచులు వట్టం సుభద్ర సారయ్య, వాంకుడోత్ జగన్, మండల యూత్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి అడిదల వీరభద్రం, మండల కోశాధికారి సూరం సుధాకర్ రెడ్డి, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ సూరం రవీందర్ రెడ్డి, మండల నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, జరుపుల శ్రీను, చెరుకుపల్లి రవి, గుగులోత్ మంగీలాల్, ఇస్లావత్ వీరన్న, రేపాకుల వెంకన్న, సీతారాములు, వీరబాబు, తేజ, మండల నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు : తొర్రూరు మండల కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, ఎంపీపీ అంజయ్య, జడ్పిటిసి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కమిషన్ సభ్యుడు వెంకట నారాయణ గౌడ్, నాయకులు రామసహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, తొర్రూర్ మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పంజా కల్పన, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు జలీల్, శంకర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

జనగామ డెస్క్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్ నవతెలంగాణ దయన్న దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డిలతో కలిసి ఉష దయాకర్ రావు మాట్లాడుతూ 60 ఏండ్ల చిరకాల స్వప్నాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఉద్యమ నాయకుడే ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం హర్షనీయమన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ వీరమనేని సోమేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు దొంతమల్ల గణేష్ మాచర్ల ఎల్లయ్య, రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

గూడూరు : తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి హైదరాబాద్ ప్రగతి భవన్‌లో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని తీగలవేణి లక్ష్మం పురం ప్రభుత్వ పాఠశాలలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. గూడూరు ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు బోడ ఎల్లయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ మాజీ ఎంపిటిసి ఐలబోయిన సమ్మక్క, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, మండల ఉపాధ్యక్షులు కోడి రవి, సినియర్ నాయకులు బెజ్జం రమేష్, సంపంగి రామన్న, నూకల అశోక్, నూకల శ్రీనివాస్ యాదవ్, మండల కుమార్, బుర్కా పాపన్న బోడ సూరయ్యలు పాల్గొన్నారు.

దంతాలపల్లి : ప్రతి వ్యక్తి తన పుట్టిన రోజున మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని ఎంపీపీ ఉమా అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోశుక్రవారం మొక్కలు నాటి, రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమా మల్లరెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, వైద్యాధికారి చైతన్య, స్పందన తెరాస పార్టీ మండల అధ్యక్షులు డి.వేణు రైతు సమన్వయ కోఆర్డీనేటర్ మల్లరెడ్డి, సర్పంచ్ దర్శనాల సుస్మిత, ఎంపీటీసీ నెమ్మది యాకన్న, సిహెచ్ఓ బాలాజీ, చలపతిరావు, సత్యనారాయణ, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కాగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ హాజరుకాకుండానే సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కొంతమంది నాయకులు కేక్‌కట్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేశారు. దీంతో సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలకు హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు అయోమయానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు అజ్మీర బన్సీ లాల్, భూక్య మోతీలాల్,నాయకులుపానుగంటి రాధాకృష్ణ, ఖదీర్, ఎన్.నరసింహ,యం.శ్రీనివాస్, ఎల్.ఉమేష్ పాల్గొన్నారు.

పెద్దవంగర : ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమనరసింహారెడ్డి, నెహ్రూ నాయక్, ముత్తినేని శ్రీనివాస్, సుధాకర్, సిరి శ్రీనివాస్, లింగమూర్తి, మల్లికార్జున చారి, హరీష్ పాల్గొన్నారు.























'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-పెద్దవంగర

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ప్రణాళికాబద్ధంగా చదివి, ఉత్తమ ఫలితాలు సాధించాలని తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ రాము అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్‌లో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రేరణ తరగతులు, భవిష్యత్తు మార్గదర్శక తరగతులను నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలంటే స్వీయ ప్రణాళికతోపాటు పాఠ్యాంశ పునశ్చరణ కీలకమని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతీ సబ్జెక్టుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించుకుని చదుకోవాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని తెలిపారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పాటించాల్సిన నియమాలను వివరించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం అల్లందాసు బిక్షపతి, కాంప్లెక్స్ హెచ్ఎంలు విజయ్ కుమార్, వెంకన్న, స్థానిక బీసీ హాస్టల్ వార్డెన్ గంట భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాచరిక పాలనకు చరమగీతం పాడాలి

రాష్ట్ర నాయకులు డాక్టర్ బోల్లేపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-జఫర్‌ఘడ్

రాష్ట్రంలో సాగుతున్న రాచరిక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొల్లేపల్లి క్రిష్ణ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్ర శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో కొనసాగింది.ఈక్రమంలో ఆయనతో పాటు కలిసి జోడో యాత్రలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న దొరల పాలన అంతం కావాలంటే, కాంగ్రెస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, అధికార పార్టీ పాలన, ప్రజల జీవన స్థితిగతులు, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుంటూపాదయాత్ర సాగింది. 60 రోజులు సాగే ఈ యాత్రకు ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి జోడో యాత్రకు అత్యధిక స్పందన లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో తమ పార్టీ దేశంలో, రాష్ట్రంలో, నియోజక వర్గ కేంద్రంలో జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బేతి జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ తుటి నరసింహ రెడ్డి, ఒబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ చల్లా తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొంగెటి రంజిత్ రెడ్డి, యూత్ నాయకులు మారపాక సందీప్, తదితరులు పాల్గొన్నారు.



రెండు కోట్లతో సేవాలాల్ ఆలయ నిర్మాణం

26న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన, సేవాలాల్ జయంతి వేడుకలు - మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-జనగామ డెస్క్

గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణంతో పాటు భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలోని 6 మండలాల గిరిజన ప్రజా ప్రతినిధులు సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ, నాయకులతో సేవాలాల్ జయంతి వేడుకల పట్ల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సేవాలాల్ స్ఫూర్తితో రాష్ట్రంలో సుమారు మూడువేల తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. సద్గురు సేవాలాల్ ఆలయ నిర్మాణానికి నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ఎకరం స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఈనెల 26న సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. సేవాలాల్ జయంతిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని గిరిజన నాయకులు వేలాదిగా తరలి రావాలని సూచించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మహారాష్ట్ర సేవాలాల్ ఆరాధ్య పండితుల, రాష్ట్రంలోని గిరిజన మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ జరుపుల బాలు నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, తొర్రూర్ సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుగులోతు వాసు నాయక్, వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ వీరమనేని సోమేశ్వర రావులతో పాటు గిరిజన సర్పంచులు ధరావత్ బాలు నాయక్, భూక్య యాకూబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం : కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ డెస్క్

టీపీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రతో పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాదయాత్రతో బీఆర్ఎస్‌లో వణుకు పుట్టిందని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్న రేవంత్ రెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా సేవాదళ్ నాయకులు గుగ్గిళ్ళ ఆది నారాయణ, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, మండల నాయకులు బైరు భార్గవ్, నీరటి చంద్రయ్య, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్,పాలకుర్తి నియోజవర్గ సోషల్ మీడియా నాయకులు కొండ శ్రీను,యువజన కాంగ్రెస్ నాయకులు యాకయ్యలి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీఆర్‌ఎస్ నేతలు

నవతెలంగాణ-జనగామ డెస్క్

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. కిష్ట గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రామచంద్ర ఆధ్వర్యంలో మొక్కలు నాటారుముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుమ్మడవెళ్లి గ్రామ పల్లె ప్రకృతి వనంలో సర్పంచ్ కత్తుల శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మొక్కలు నాటడం జరిగింది.ముఖ్య అతిథిగాఎంపీపీ చిట్ల జయశ్రీ-ఉపేందర్ రెడ్డి హాజరై మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ గువ్వల రవి, వర్క్స్ కమిటీ చైర్మన్ నాగేందర్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, సోషల్ మీడియా ఇన్చార్జి విష్ణు, మండల నాయకులు మల్లేశం, రాజు, ఆనంద్, యాదగిరి, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ నరేష్, ఎంపీడీఓ, ఏపిఓ, కార్యదర్శ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.





గడీల దొరల పాలనకు... చరమగీతం పాడుదాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ-జనగామ డెస్క్



గడీల దొరలపాలనకు చరమగీతం పాడుదామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి జోడోయాత్ర శుక్రవారం మండలానికి చేరుకోగా పాముసూరు గ్రామంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో విఫలమైందని విరుచుకుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే అవినీతి అక్రమాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకునేందుకు హత్ సే హత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. ప్రజలను పలకరిస్తే కేసీఆర్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకై అమాయక ప్రజల బలిదానాలు చేస్తే, బంగారు తెలంగాణ పేరిట, మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని అప్పులమయంగా చేశారని ఆరోపించారు. మంత్రి ఎర్రబెల్లి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, చేతక్ బండి ఉన్న ఎర్రబెల్లి, వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించాడో బహిరంగ చర్చకు సిద్ధమాఅని, ఎక్కడైనా సరే తాను ఆధారాలతో నిరూపిస్తానని సవాల్ విసిరారు. రాసలీలల రాజయ్యగా స్థానిక ఎమ్మెల్యే పేరు వచ్చిందని, ఆరోగ్య శాఖ మంత్రిగా రాజయ్య, గతంలో విద్యాశాఖ మంత్రిగా కడియం శ్రీహరి, ఈప్రాంతంలో ఇద్దరూ ఉపముఖ్యమంత్రి స్థానాల్లో ఉండి నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రి, ఓ డిగ్రీ కళాశాల తేలేదని మండిపడ్డారు. అన్నీ వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. రాష్ట్రంలో దళిత బంధు పేరుతో అమాయక దళితులను మోసం చేస్తున్నారనీ అన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేలకు ఎన్నికల ఖర్చుగా దళిత బంధు పేరిట లబ్ధి పొందకముందే,3లక్షలు వసూలు చేసిన ఘనత రాజయ్యదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు రవి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ కుమార్, అమతరావు, రఘునాథ పల్లి ఎంపిపి వరలక్ష్మి, అన్నీ మండలాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు అడహాక్ పద్ధతిలో నిర్వహించాలి



నవతెలంగాణ-దేవరుప్పుల

కొత్త జోన్లు,కొత్త జిల్లాలకు అనుగుణంగా 317 పంచాయితీలు తెగడం లేదని, ఆ జీవో వచ్చి ఏడాది దాటినా సమస్యలు వస్తూనే ఉన్నాయని, జీవో 317 ఉత్తర్వుల అమలులో జరిగిన తప్పిదాలను సర్కారు,విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోతుందని అందుకే ఉపాధ్యాయుల పదోన్నతులు అడహాక్ పద్ధతిలో నిర్వహించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ అన్నారు. ఇటీవల ప్రభుత్వం టీచర్ల బదిలీలు ప్రమోషన్లకు షెడ్యూలు ఇచ్చింది. ఈ ప్రక్రియ పూర్తయితే తమకు మళ్ళీ న్యాయం జరగదని చాలామంది బాధిత టీచర్లు కోర్టును ఆశ్రయిస్తున్నారు. బదిలీలు, పదోన్నతుల విషయంలో ఇటీవల కోర్టు మధ్యంతర ఉత్తర్వులు,తదుపరి చర్యల గురించి ఉపాధ్యాయ లోకం ఆందోళన చెందుతుంది. మార్చి 14వ తేదీ వరకు షెడ్యూల్ ఏమి చేసే అవకాశం లేదని, మరియు ముందస్తు ఎన్నికల భయం వారిని వెంటాడుతోందని అన్నారు. సెలవుల్లో టెన్త్ పేపర్ల మూల్యాంకన విధులుంటాయి. తర్వాత ఎన్నికల గంట మోగితే బదిలీలు ప్రమోషన్లు ఇక ఉండవని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయుల పదోన్నతులను అడహక్ పద్ధతిలో నిర్వహించాలని, ఆందోళన చెందుతున్న ఉపాధ్యాయులందరికీ తగిన న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ డిమాండ్ చేస్తూ ఉందని ఒక ప్రకటనలో తెలిపారు.

ముదిరాజ్ సమస్యలపై జీవన్ రెడ్డి మాట్లాడటం పట్ల హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ముదిరాజ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శాసన మండలి సభలో మాట్లాడటంపై కాంగ్రెస్ మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏకు బదిలీ చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. జీవన్‌రెడ్డి లాగే ప్రతి శాసన మండలి, శాసన సభ సభ్యులు వారి గొంతు వినిపించాలని వేడుకున్నారు.

టెన్త్ విద్యార్థులకు అల్పాహారం అందించాలి

నవతెలంగాణ - ములుగు

ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదోతరగతి విద్యార్థులకు సాయంత్రం సమయంలో అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ములుగు జిల్లా డీఈఓ పాణిని తెలిపారు. శుక్రవారం మండలంలో మోడల్ స్కూళ్లు, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆయన అల్పాహారం అందించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో విద్యా శాఖ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం, సాయంత్రం గంట పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోందని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వమే 34 రోజుల పాటు విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా పరిధి 02 ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 మోడల్ స్కూళ్ల లో 1291 మంది పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు అందించనున్నట్టు తెలిపారు. ములుగు జిల్లాలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి రోజుకు రూ.15 విలువైన అల్పాహారం అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులు కొందరు పాఠశాలకు ఉదయం పరిగడపున వస్తున్నారని, మధ్యాహ్నం భోజనం అనంతరం మరో అయిదు గంటల పాటు భోజనం లభించని కారణంగా చదువుపై ఏకాగ్రతను పెట్టలేక పోతున్నారన్నారు. సాయంత్రం వేళల్లో అల్పాహారం ఇస్తే చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. సంబంధిత నిధులను ఎస్ఎంసి ఖాతాల్లో జమ చేసినట్టు సమగ్ర శిక్షణ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. ములుగు జిల్లాలో పదవ తరగతి ప్రత్యేక తరగతుల విద్యార్థుల అల్పాహారం కోసం రూ. 6,58,410 లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. దీని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానవోపాధ్యాయులకు సూచించారు.



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా ప్రభుత్వ పాఠశాల్లో 2021-22 9 వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన 40మంది విద్యార్థులకు కోరమాండల్ ఇంటర్నేషనల్ వారు శుక్రవారం హనంకొండ అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యక్రమం లో నగదు రూపంలో ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ప్రథమ స్థానంలో ఉన్న 20 మంది విద్యార్థులకు 5000 రూపాయల నగదు, ద్వితీయ స్థానంలో ఉన్న 20 మంది విద్యార్థులకు 3500 నగదు ను అందించారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా,ములుగు జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, కోరమాండల్ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, సుజన్ కుమార్, సుమన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ గ్రామీణ పాఠశాలలలో బాలికలను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని , వారికీ అవకాశం ఇస్తే అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తారని చెప్పారు. బాలికలు బహుళ సామర్థ్యాలు కలిగి ఉంటారని వారి లోని ప్రతిభను గుర్తించి మంచి శిక్షణ ఇవ్వడం ఉపాధ్యాయుల కర్తవ్యం అని చెప్పారు. అనంతరం ప్రతభ పురస్కారం అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు,తల్లితండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- వెంకటాపురం

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో కేక్ కట్ చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షులు గంపరాంబాబు మాట్లాడుతూ.. వచ్చే జన్మదినం నాటికి ప్రధాన మంత్రి కావాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ పాయం రమణ, సర్పంచులు పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి, అట్టం సత్యవతి ,సొర్లం సమ్మయ్య, కురుస సూరిబాబు, మడకం సారయ్య, యువ నాయకులు బాలసాని వేణుగోపాల్ ,సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పిల్లరిసెటి మురళి, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, శాంతమూర్తి, మహిళా అధ్యక్షురాలు మాధురి పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కమ్మ కళ్యాణ మండపంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ మాట్లాడారు. ప్రజల కోసం అనునిత్యం పోరాడుతూ అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, పృథ్వీరాజ్, గోవిందరావుపేట మీడియా ఇంచార్జ్, ఎంపీటీసీ వి స్వరూప, కర్లపల్లి సర్పంచ్ ఈక అంజిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, శ్రీనివాసాచారి, పూర్ణచందర్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ లకావత్ చందులాల్, ఉప సర్పంచ్ హనుమంతరావు, మండల నాయకులు పాల్గొన్నారు

గణపురం : మండలంలోని గణపురం. చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావ, సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన్‌రావు. పొట్ల నగేష్. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు

చిట్యాల : ముఖ్యమంత్రి కేసీఆర్ 69 వ జన్మదిన వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరెపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి , జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై మండల కేంద్రంలో బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, కో ఆప్షన్ రాజ్‌మహ్మద్, మహిళ విభాగం అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, మండల నాయకులు రమేష్, శ్రీదేవి, సరోజన, వీరస్వామి, రమణ చారి, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

రేగొండ : నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్, గోరుకొత్తపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మటిక సంతోష్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రంగయ్యపల్లి గ్రామంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కొడవడంచ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేందర్, సంతోష్ మాట్లాడారు. రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభివృద్ధికి అగ్రస్థానం కల్పించారని తెలిపారు. వైస్ ఎంపీపీ కుందూరు ఉమా విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞాన్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ హింగే మహేందర్, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్, బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టేం శంకర్, టౌన్ ప్రెసిడెంట్ కొలెపాక బిక్షపతి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, రాజేశ్వరరావు, యూత్ నాయ కులు ప్రశాంత రావు, అజయ్ పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రైతు బాంధవుడు రైతు సంక్షేమం కోసం, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టి చేస్తూ జనరంజకంగా పరిపాలన చేస్తున్నాడని సీఎంను కొనియాడారు. సర్పంచ్ మోటె ధర్మారావు,రైతు సమన్వయ కమిటి జిల్లా డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మందరగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం అవరణలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఎంపీపీ బన్సొడ రాణిబాయిరామారావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమతమనోహర్, సర్పంచ్ శ్రీపతిబాపు, పీఏసీఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, నియోజక వర్గ మహిళ అధ్యక్షురాలు కేధారి గీత బాయి, మహిళ మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, రైతు బంధు మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బీఆర్ ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు బాబురావు, ఉపాధ్యక్షులు రామయ్య ప్రధాన కార్యదర్శి కిరణ్, యూత్ అధ్యక్షులు ఆలిమ్ ఖాన్, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లీ మహేష్ , ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇబ్రహీం, టౌన్ ప్రెసిడెంట్ రాకేష్, యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్, బొమ్మపు ర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో

ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు జన్మదిన వేడుకల్లో భాగంగా మహదేవపూర్ మండల పరిషత్ కార్యాలయ అవరణలో ఎంపీపీ బి రాణీబాయి రామారావు మొక్కను నాటారు. జెడ్పీ సీఈఓ రఘువరన్, ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఏపీఓ రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆయలంలో మ త్రివేణి సంగమ గోదావరి తీరంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ ఆధ్వర్యంలో మహా మత్యుంజయ జప సహిత హెూమం కార్యక్రమం చేపట్టి పూజలు చేశారు. వచ్చే 2024 పార్లమెంట్ ఎన్నికలలో భారత దేశ ప్రధానిగా ఘన విజయం సాధించి, భారత దేశ అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వరా స్వామి వారి సన్నిధిలో నిరుపేద కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు.








భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో..

నవతెలంగాణ - భూపాలపల్లి డెస్క్

సీఎం కేసీఆర్ కారణ జన్ముడని భూపాల పల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షినిరాకేష్ అన్నారు. శుక్రవారం కాటారం ప్రభుత్వ ఐటీఐ, జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బానిసత్వంలో ఉన్న తెలంగాణను బానిసత్వపు సంకెళ్ల నుండి విడిపించడానికి ప్రాణ త్యాగానికి సిద్ధమైన పోరాటయోధుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో రగిలించి తెలంగాణ సాధించి నేడు బంగారు తెలంగాణ దిశలో పరుగులు పెట్టిస్తున్న గొప్ప పరిపాలన అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యాలతో దేశముఖ చిత్రంలో చిరునామాలేని తెలంగాణ రాష్ట్రం నేడు సంక్షేమ పథకాలతో భారతదేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ స్థాపించి దేశ అభివృద్ధికి కంకణం కట్టుకున్నాడన్నారు. అనంతరం పుట్ట లింగమ్మ చారి టబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకి వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. కాటారం సర్పంచ్ తోట రాధమ్మ , నియోజక వర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు, రైతు బంధు అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఎంపీటీసీ. బాసాని రవి, ఉపాధ్యక్షులు ఊర వేంకటేశ్వర రావు, గాలి సడవలి, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, సోషల్ మీడియా ఇంఛార్జి వంగల రాజేంద్ర చారి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ గొర్ల వెంకట స్వామి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ములుగు జెడ్పీ కార్యాలయంలో...

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినవేడుకలు ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయ ఆవరణలో ఈజీఎస్ సిబ్బంది శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ములుగు జడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశానికి నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. జెడ్పీటీసీ సకినాల భవాని, ములుగు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, ఎంపిటిసిలు గొర్రె సమ్మయ్య, విజయ్ రామ్ నాయక్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, చెన్న విజయ్, కోగిల మహేష్, వేల్పూరి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

100 మంది గర్భిణులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డీఎంహెచ్ఓ అప్పయ్య, కార్యాలయ సిబ్బంది తరపున స్థానిక ములుగు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వందమంది గర్భిణులకు పండ్లు పంపిణీ చేశారు. డీసీహెచ్ఎస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, కంటి వెలుగు ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ పవన్, డెమో తిరుపతయ్య, సీహెచ్ఓ సంపత్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్లు, సంపత్, భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పాలకవర్గంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ పూర్ మండలానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్‌రావును కాళేశ్వరం దేవస్థానం చేర్మెన్‌గా, డైరెక్టర్లుగా మండల కేంద్రానికి చెందిన గురువు సిద్ధాంతి బాను ప్రకాష్‌ను, సీనియర్ నాయకులు కలికొట దేవేందర్, కుంభం పద్మకు సోషల్ మీడియా ఇంఛార్జి దబ్బేట రవీందర్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దేవస్థానం చైర్మన్ గా నియమించినందుకు సీఎం కేసీఆర్, నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మదూకర్. జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని- రాకేష్ కు నూతన కమిటీ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధిహామీ ఉద్యోగులఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో

మహాదేవపూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి, ఉపాధిహామీ ఉద్యోగులు, ఐకాస సభ్యులు ఏపీఓ, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కార్యాలయంలో ఎంపీపీ రాణి బాయ్ రామారావు ఆధ్వర్యంలోమ కేక్ కట్ చ ఏసి ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈఓ రఘువరన్, ఎంపీడీఓ శంకర్, తాసిల్దార్ శంకర్, ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



జననేతకు ప్రముఖుల శుభాకాంక్షలు

నవతెలంగాణ- తాడ్వాయి

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు, జననేతకు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం వద్ద మండల పార్టీ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు మల్లన్న మాట్లాడారు. మండల కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, రైతు సమన్వయ కమిటీ నాయకులు దిడ్డి మోహన్ రావు, మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, ముంద్రాతి రాజశ్రీ, పీఏసీఎస్ డైరెక్టర్ లింగ చారి, జీసీసీ డైరెక్టర్ పురుషోత్తం, సర్పంచులు గౌరబోయిన నాగేశ్వర రావు, నాయకులు చల్ల రజనీకర్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్, పోగు నాగేష్, పత్తి గోపాల్ రెడ్డి, కొర్నెబెల్లి శివన్న, ఇంద్రారెడ్డి, ముంద్రాతి శ్రీను, బీఆర్ఎస్ మహిళా నాయకులు నాగమ్మ, పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు. కాగా పార్టీ యూత్ మండల అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ విభాగం నేతలు వనదేవతలను దర్శించుకుని కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లించారు.





అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ లోని భీమారం అంబేద్కర్ సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిదిగా విచ్చేసి కేకు కట్ చేసిన లివర్ధన్నపేట ఎమ్మెల్యేవరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు అరూరి రమేష్ 55వ డివిజన్‌లోని భీమారం శివాలయంలో కార్పొరేటర్ జక్కుల రజిత వేంకటేశ్వర్ల, డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతరం భీమారం సెంటర్లో బిఆర్ ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు అటికం రవీందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలలో 69 కిలోల కేకుతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, బంగారు తెలంగాణ నిర్మాత, నాలుగున్నర కోట్ల ప్రజల జీవ నాడి, ప్రజా సంకల్ప నాయకులు గౌరవ తెలంగాణ ఉద్యమ రథ సారథులు, తెలంగాణ రాష్ట్ర అభివద్ధి ప్రదాత, కార్యదీక్ష పరుడు, మేదోశక్తితో బంగారు తెలంగాణకు బాటలు వేసిన తెలంగాణ జాతిపిత.. కాలేశ్వరం జలాలతో బీడు భూముల్లో సిరులు కురిపించిన అపభగీరథుడు, సంక్షేమ పథకాల సష్టికర్త, అలు పెరగని వీరుడు దేశానికి జాగతి చేసి జాతి భవితను మార్చంగ. నడుము కట్టిన ధీరుడా భావి భారత సూర్యుడాతెలంగాణ విధాత భావి భారత నిర్మాత భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి హదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ శిరంగి సునీల్ కుమార్,రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ చింతల లక్ష్మణ్, డైరెక్టర్లు కంచర్ల త్యాగరాజు, దేశిని భరత్, డివిజన్ ఉపాధ్యక్షులు రాయికంటి సుధాకర్, సంగాల చిన్న, డివిజన్ యూత్ అధ్యక్షుడు గుంజే సాయి కుమార్, మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్,గ్రామ కార్యదర్శి నాతి సమ్మయ్య,గ్రామ యూత్ అధ్యక్షులు బేతెల్లి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాష్ట్రం అభివద్ధి పదంలో దూసుకెళ్తుందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ పథకాలను అమలు చేస్తున్నాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పరకాల ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ రేణుగుంట్ల సదయ్య, నాయకులు విజయ్ కుమార్, రాజేందర్, గణేష్, శివ, చంద్రారెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ముల్కనూర్ బస్టాండ్ కూడలి వద్ద హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి మాజీ ఎంపీపీ సం గ సంపత్ బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మర్పాటి మహేందర్ రెడ్డి ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు సదానందం పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : ప్రజా ఆరోగ్య పరిరక్షణయే ధ్యేయంగా ప్రతి ఒక్క డాక్టర్లు సిబ్బంది ప్రతి ఒక్కరు పనిచేయాలని రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కరుణాపురం గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ ని కట్ చేసి, కుష్టి రోగులకు, వ్యాధిగ్రస్తులకు బ్రెడ్ పండ్ల పంపిణీ చేశారు. అనంతరం పి హెచ్ సి ప్రాంగణంలో చెట్లను నాటారు. తధానంతరం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాలను పరిశీలించి సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో సాంబశివరావు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారి జన్మదినాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలలో జరిపించడం ఒక శుభ పరిణామం అని అన్నారు. ప్రజా ఆరోగ్యాలను బాగు చేయాలని ఉద్దేశంతో మంచి సంకల్పంతో గతంలో కంటే ఆరోగ్య శాఖకు అధిక నిధులను కేటాయించడం సంతోషకరమన్నారు.

ఇందుకు అనుగుణంగా ప్రజలకు ఆరోగ్యపరమైన విషయాలలో డాక్టర్లు మొదలుకొని వైద్య సిబ్బంది లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అహర్నిశలు పనిచేసి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయడం, మెరుగైన వైద్యం అందించేందుకు తగిన 400, నుంచి 500 పడకల హాస్పిటల్ నిర్మించడం గొప్ప విశేషం అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ప్రైవేట్ హాస్పటల్లో అదనంగా డబ్బు ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యంతో పాటు సామాజిక సేవాలో భాగస్తులను చేయడానికి ఈ వినూత్న కార్యక్రమాలను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జన్మదినన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడం, పండ్ల పంపిణీ చేయడం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల శ్రీలత సత్యనారాయణ, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు జుబేదాలాల్ మొహమ్మద్, సర్పంచ్ కలకోట అనిల్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ లలితా దేవి, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ వాణి శ్రీ, డాక్టర్ యాకూబ్ పాషా, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీనాథ్, సిహెచ్ఓ బానోతు నెహ్రూ నాయక్, మీడియా ఆఫీసర్ అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఫార్మసిస్ట్ పాక శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నగరంలోని ఆజంజాహి మిల్ గ్రౌండ్ లో ఆర్యవైశ్య మిత్ర బందం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుతున్న అభివద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఎగ్జిబిషన్ ద్వారా ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్రబందం నాయకులు ఎర్ర ప్రకాష్, బూరల సత్యనారాయణ, ఇమ్మడి శ్యాం బాబు, పుల్లూరు రఘుబాబు, దుబ్బ నారాయణ, యాద గణేష్, శ్రీనివాస్, కష్ణమూర్తి, పరమేశ్వర్, బద్రి, రవీందర్, ఆంజనేయులు, సురేష్, నమశ్శివాయ, సురేందర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని శివాలయంలో శివలింగానికి పాలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం చేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పర్వతగిరి : భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ పార్టీ) అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలం లోని కల్లెడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ చేశారు.అనంతరం వ్యవసాయ పనులు చేస్తున్న రైతు కూలీల వద్దకు వెళ్లి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్న నాయక్, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల మధు, రైతు విభాగం అధ్యక్షుడు బాల్య వెంకటరాజు,నాయకులు మంతుర్తి కుమారస్వామి, బూర శ్యామ్, మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ, కర్మిల్ల దుర్గారావు, మాజీ ఎంపీటీసీ రాయపురం రమేష్, జంగిలి బాబు, జేరిపోతుల కార్తీక్, బోట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మండలం లోని ఏనుగల్‌లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ పార్టీ) అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా తక్కలపల్లి భాస్కర రావు ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్, మండల యువజన అధ్యక్షులు గూడ నరేందర్, మల్యా తండా సర్పంచ్ బోడ సుజాత ఈరియా నాయక్ ఉపసర్పంచ్ పెండ్లి రమేష్, గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ డాక్టర్ లింగమూర్తి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజు, వార్డు సభ్యులు తొర్రి లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు నల్లపు దేవేందర్, కానిగంటి కుమారస్వామి, గడ్డం శేఖరయ్య, కానిగంటి రాజు, యూత్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : దేశం మెచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మార్క అన్నారు.శుక్రవారం సీఎం కెసిఆర్ 68 జన్మదినం సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని ఆత్మకూరు మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుని ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు.అనంతరం వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి,మార్క రజనీకర్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖమంత్రి చెయ్యని అభివద్ధి చేసిన నేత కెసిఆర్ అని దేశమే అబ్బురపడేలా అభివద్ధి పథకాలు తెచ్చిన ఏకైక నాయకుడు కేవలం కెసిఆర్ గారేనని కొనియాడారు.ఇలాంటి సీఎం దొరకడం తెలంగాణ ప్రజల అదష్టం అన్నారు.అలాగే ఆత్మకూరు గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి,టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్, అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు, వివిధ గ్రామాల సర్పంచ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దుంపల బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు,బోళ్లబోయిన రవియాదవ్, అంకూస్, విశ్వేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మదుకర్, యూత్ అధ్యక్ష వంశీ ఆత్మకూర్ ఉపసర్పంచ్ స్వాతీ-భగవాన్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్, కుమార్, పొగాకుల సంతోష్, వేముల నవీన్, రాజ్ కుమార్, గణేష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 69వ పుట్టిన రోజు సందర్భంగా నడికూడ మండలం కేంద్రంలో రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్ల ఆదేశాల మేరకు నాగూర్ల యువసేన నాయకులు వరికెల కిషన్ రావు, లోకేటి నగేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడి సెంటర్ పిల్లలకు పళ్ళు పంపిణీ చేసి, చిన్నారి అక్షర చేత పంట పొలాల్లో యువసేన నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ కూలీలకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగుర్ల యువసేన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడు, రైతుల పక్షపాతి అని, రైతు కష్టం తెలిసిన నాయకుడని రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకం లాంటి అనేక సంక్షేమ పథకాలు పెట్టి రైతులకు అండగా నిలిచిన రైతు బాంధవుడని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు వరికెల కిషన్ రావు, లోకేటి నగేష్, వంకే రాజు, ముత్రి నాగరాజు, ముదిరాజ్ సొసైటీ చైర్మన్ శ్యామ్ రాజ్, తాళ్ల వంశీ, కిన్నెర రాజు, బాధలు గాని శ్రీధర్, అట్టెం బాబు, గోనెల రమేష్, మోకిడి రాజు, కిన్నెర రవి, ఆర్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు గండు రామకష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, బిల్లా రమణారెడ్డి, పున్నం సంపత్ ,దాడి మల్లయ్య, శ్రీధర్ రెడ్డి ,రఘుపతి రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోడిశాలసమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో, కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగ స్వరాష్ట్రాన్ని సాధించిన చారిత్రక యుగపురుషుడు అని కొనియాడారు. సాధించిన తెలంగాణను స్వర్ణమయం చేస్తున్న సుపరిపాలకుడు అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తురి స్వామి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిషాల వినయ్ గౌడ్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, మండల కార్యదర్శి. జడ్సన్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, జాగతిమండల అధ్యక్షులు గోడిశాల విక్రం గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు మేకల కోమల , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వేలేరు : వేలేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, రవీందర్, కో ఆప్షన్ జానీ, బీఆర్ఎస్ మండల సమన్వయకర్తలు బిల్లా యాదగిరి, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గొవింద సురేష్, జోగు ప్రసాద్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు అన్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ లోని జాన్ పిరిల్, ఆదర్శనగర్ లలో గద్దె బాబు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మంచి ఆలోచన చేసిన వారే మంచి పరిపాలన చేస్తారని, కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టిన ప్రజల గుండెకు హత్తుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తుమ్మ రవీందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు తరగల ప్రసాద్, బిఆర్ఎస్ 17వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, సీనియర్ నాయకులు ఊరుగొండ కుమార్, ఎండి ఆరిఫ్, నజీర్, నరేందర్, రాజు, సోహెల్, మాషుక్, టోనీ, యాదగిరి, తాజుద్దీన్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శుక్రవారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్ ఉత్తర ప్రదేశ్ లోని కాశి విశ్వేశ్వరాలయంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన ప్రాణాలను సైతం పనంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో దేశ ప్రధాని స్థానంలో ఉండాలని పూజలు చేయించినట్లు మోతిలాల్ తెలిపారు.

మట్టెవాడ : భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బారాస రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి వరంగల్ చౌరస్తాలో మహిళలకి జాకెట్ అరటిపళ్ళు తమలపాకు తాంబూలం తో పాటు 116 రూపాయలు పురుషులకు టవల్తో పాటు 116 రూపాయలు తాంబూలం సమర్పించి వినూత్న రీతిలో కెసిఆర్ జన్మదిన వేడుకలను జరిపి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాబోయే భారత ప్రధాని కెసిఆర్ ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని భగవంతుని కోరుకుంటూ పేదలకు చిరు కానుకలు అందించడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోసారి అధికారం చేపట్టే విధంగా కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు నివాసములో శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా రవీందర్ రావు మధుమతి దంపతులతో కలిసి శ్రీరాములు,శంకర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్నేని రవీందర్ రావుమాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమ కోసం ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా సాగునీటి అమలుతో పాటు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెలి శ్రీరాములు, జెడ్పికో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్, ఎంపీటీసీ కల్పనమధుకర్, సర్పంచ్ జన్ను కుమార్ స్వామి, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లె పెల్లి పరమేష్ గౌడ్,డైరెక్టర్ రాజు,సింగారపు విజయ్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో తెలంగాణ స్వాతంత్ర్య యోధుడు, తెలంగాణ రాష్ట్ర స్థాపికుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. అదేవిదంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల కి స్టడీ మెటీరియల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, ప్రైమరి పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు, నడికూడ ఎంపిటిసి అప్పం చేరాలు, పులిగిల్ల గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం గౌడ్, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొల్లె బిక్షపతి, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్ కుమార్, సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ దోమ పవన్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్, ఎంపీటీసీలు మేకల సతీష్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నారగని శ్రీనివాస్, ముక్కెర రాజు, గ్రామ కార్యదర్శులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ(ఆత్మకూర్) : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కొనియాడారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల గ్రామంలో సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014లో తమ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ దేశ ప్రజలందరికీ విస్తరించాలని కేసీఆర్ భారత రాష్ట్ర సమితిని స్థాపించారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మనోహర్,రాష్ట్ర నాయకులు చింతం సదానందం, ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

















